

పోలీసులు రికవరీ చేసిన మొబైల్ ఫోన్లు



రూ.2కోట్ల విలువ చేసే ఫోన్ల రికవరీ



మాట్లాడుతున్న ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

కడప (క్రైం), ఫిబ్రవరి 2: మొబైల్స్ పోగొట్టుకున్న బాధితులకు రికవరీ చేసి తిరిగి అప్పజెప్పడంలో రాష్ట్రంలోనే తొలిస్థానంలో కడప పోలీసులు ఉన్నారని, రూ.2కోట్ల విలువచేసే ఫోన్లు రికవరీ చేశామని ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో రూ.2 కోట్ల విలువ చేసే 650 మొబైల్ ఫోన్లను బాధితులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకి గురై ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో జిల్లా పోలీసులు రాజీపడలేదన్నారు. ఇప్పుడు అందించిన ఫోన్లు ఏపీలో ఉన్న జిల్లాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్ ఇతర రాష్ట్రాలకు వెళ్లినా వదలకుండా రికవరీ చేశామన్నారు. అపరిచితులు అమ్మే ఫోన్లను ఎవ్వరూ కొనుగోలు చేయవద్దని సూచించారు. అమ్మేవారు పరిచయస్తులైనా ఆ ఫోన్లకు బిల్లులు లేకుండా కొనుగోలు చేయవద్దన్నారు. తక్కువ రేటుకు వచ్చింది కదా అని కొనుగోలు చేస్తే చిక్కుల్లో పడతారన్నారు. ఫోను చోరీకి గురైనా, మిస్ అయినా సమీపంలోని పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. వెంటనే సిమ్, ఈఎంఈఐ బ్లాక్ చేస్తారన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా పోలీసు సైబర్ విభాగం సీఐలు శ్రీధర్‌నాయుడు, మధుమల్లేశ్వర్‌రెడ్డి, ఎస్ఐ జీవన్‌రెడ్డి, సిబ్బందిని అభినందిండమే కాకుండా ప్రశంసాపత్రాలు అందించారు.

పరీక్షలు ప్రశాంతంగా జరగాలి

● ఇంటర్, టెన్త్ పరీక్షలపై సమన్వయ కమిటీ సమావేశంలో జేసీ

కడప (ఎడ్యుకేషన్), ఫిబ్రవరి 2: ఇంటర్మీడియట్, టెన్త్ పబ్లిక్ పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా, పకడ్బందీగా నిర్వహించాలని జేసీ గణేశ్‌కుమార్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టరేట్‌లోని తన చాంబరులో ఇంటర్, టెన్త్ పరీక్షల నిర్వహణపై కమిషనర్ ప్రవీణ్‌చంద్, డీఆర్వో గంగాధర్ గౌడ్ సంబంధిత శాఖల అధికారులతో వేర్వేరుగా సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్‌కు మార్చి 1 నుంచి 20 తేదీ వరకు పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లాలో మొత్తం 69 కేంద్రాల ఏర్పాటు జరిగిందని, ఆయా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు రెవెన్యూ అధికారులకు సూచించారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. పరీక్ష ప్రారంభానికి అర్ధగంట ముందు నుంచి పరీక్ష పూర్తయ్యే వరకు విద్యుత్ నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని అధికారులకు ఆదేశించారు. పరీక్ష సమయంలో ఉదయం 6 నుంచి 8 మధ్యలో అన్ని రూట్లలో బస్సులు నడపాలని, పరీక్ష పూర్తయ్యాక కూడా బస్సు సౌకర్యం ఉండేలా చూడాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ఇక పదో తరగతికి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 27,858 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. ఈ పరీక్షలు మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు జిల్లాలోని 153 కేంద్రాల్లో జరగనున్నాయని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన మౌలిక వసతులు సిద్ధం చేయాలన్నారు. సమావేశంలో ఆర్ఐవో వెంకటసుబ్బయ్య, డీఈవో రాఘవరెడ్డి, పోలీసు, ఆర్టీసీ, విద్యుత్ శాఖల అధికారులు, పరీక్షల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణపై అధికారులతో మాట్లాడుతున్న జేసీ గణేశ్‌కుమార్

ఇదేంది జగనన్నా..?

● మద్యం నిషేధం అంటివి..
● గద్దెనెక్కాక విచ్చలవిడిగా అమ్మకాలు ● ఆదాయాన్ని తాకట్టు పెట్టి మరీ అప్పులు
● నాలుగేళ్లలో రూ.5317 కోట్ల మద్యం గుటగుట



(కడప-ఆంధ్రజ్యోతి): జగన్ చెప్పే మాటలకు ఆచరణకు పొంతనే ఉండదంటారు. అధికారంలోకి వస్తే దశల వారీగా మద్యం నిషేధిస్తామని ప్రతిపక్ష నేత హోదాలో హామీ ఇచ్చారు. మద్యం ఎన్నో కుటుంబాల మహిళల మంగళసూత్రాలను తెంచుతుందని సెంటిమెంటు డైలాగులు చెప్పుకొచ్చారు. మాట తప్పను, మడమ తిప్పను, ఆ మాట కోసం కట్టుబడి ఉంటానంటూ హామీ ఇచ్చారు. ఆ మేరకు వైసీపీ పేటీఎం బ్యాచ్‌లు సైతం ఎనలేని ఎలివేషన్లు ఇచ్చాయి. మహిళలు మద్యనిషేధం నిజమని నమ్మారు. ఓట్లన్నీ గంపగుత్తగా ఫ్యాను గుర్తుకు కుమ్మరించారు. అయితే సీఎం అయిన తరువాత జగన్ మద్య నిషేధ హామీని మడత పెట్టేశారు. మద్యం మాన్పించేందుకు బాటిల్ ముట్టుకుంటే షాక్ కొట్టేలా రేట్లు పెంచుతున్నామంటూ చెప్పుకొచ్చారు. ప్రభుత్వ వైన్ షాపులు ఏర్పాటు చేసి గత ప్రభుత్వ హయాంలో అమ్మిన బ్రాండెడ్ మద్యాన్ని అటకెక్కించి పిచ్చిపిచ్చి బ్రాండ్లు (మందు బాబులు చెప్పే మాటలు), ఎన్నడూ వినని మద్యాన్ని అమ్ముతున్నారు. టీడీపీ హయాంలో క్వార్టరు రూ.50 ఉండే చీప్ లిక్కరు జగన్ హయాంలో రూ.140 కి చేరింది. ఏ మందు పట్టినా ధరలు అమాంతం పెంచేశారు. త్వరలోనే ఎన్నికలు వస్తున్నాయి. మరి ఇచ్చిన హామీ మేరకు జగన్ మద్య నిషేధం చేస్తారా.. అంటే ఆ పరిస్థితి లేదు. ఎందుకంటే మద్యం ఆదాయాన్ని తాకట్టుపెట్టి కార్పొరేషన్ ద్వారా అప్పు తీసుకువచ్చారు. ఇప్పుడు ప్రభుత్వం నడవాలంటే మద్యం ఆదాయం కూడా కీలకంగా ఉంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో మద్య నిషేధం హామీ కూడా తూచ్‌గా మారింది. కడప జిల్లాలోనే నాలుగేళ్ల కాలంలో రూ.5,317కోట్ల మద్యం అమ్మకాలు సాగాయి.

ఉమ్మడి వైఎస్సార్ కడప జిల్లాలో 224 మద్యం షాపులు, 35 బార్లు ఉండేవి. జగన్ సీఎం అయిన తరువాత.. ప్రైవేటు స్థానంలో ప్రభుత్వమే మద్యం అమ్మకాలు చేస్తుంది. ఎన్నికల హామీ మేరకు దశలవారీ మద్యనిషేధంలో భాగంగా మద్యం దుకాణాలు తగ్గిస్తున్నాం అని చెప్పారు. మందు సీసా పట్టుకుంటే షాక్ కొట్టేలా ధరలు పెంచామన్నారు. అయితే ఇక్కడ గతంలో ఎన్నడూ వినని బ్రాండ్లు, ధరలు ఉండడంతో పొరుగు మద్యం ఏరులై పారింది. కర్ణాటక, హైదరాబాదు, గోవా నుంచి మద్యం వచ్చేది. ప్రభుత్వానికి ఆదాయం పడిపోవడంతో నాలిక్కరుచుకుని మళ్లీ ధరలు తగ్గించింది. మద్యం షాపుల టైమింగ్‌లు కూడా పెంచుకుంటూ వచ్చింది. ఇక బార్లు అయితే 24/7గా మారాయి. గతంలో మద్యం తాగి అల్లరి చేసినా, ఆరుబయట తాగినా కేసులు పెట్టేవారు. జగన్ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి లేదు. ప్రభుత్వం నడవాలంటే మద్యం ఆదాయం కూడా కీలకం కావడంతో అమ్మకానికే ప్రాధాన్యత ఇస్తూ వచ్చింది. దీంతో షరా మామూలుగానే బెల్టుషాపులు వచ్చేశాయి. ఫోను కొడితే పల్లెల్లో కూడా మద్యం డెలివరీ చేస్తున్నారు. మందుబాబులు ఆరుబయట తాగుతున్నా సంబంధిత అధికారులు చూసీచూడనట్టు ఉంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.



గుట గుట గుట

జిల్లాలో కడప, ప్రొద్దుటూరు పరిధిలో ఎక్సైజ్ డిపోలున్నాయి. జిల్లా విభజనకు ముందు రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాలు కూడా కడప డిపో పరిధిలోనే ఉండేవి. నాలుగేళ్లలో జిల్లాలో రూ5,317.66 కోట్ల మద్యం అమ్మకాలు సాగాయి. కడప డిపో పరిధిలో రూ.2837.70 కోట్లు, ప్రొద్దుటూరులో రూ.2479.96 కోట్ల అమ్మకాలు జరిగాయి.

● ప్రొద్దుటూరు డిపో పరిధిలో..

2020-21 ఆర్థిక సంవత్సరంలో ప్రొద్దుటూరు ఎక్సైజ్ డిపో పరిధిలో 5,90,079 కేస్‌ల మద్యం, 1,36,833 కేస్‌ల బీర్లు అమ్ముడుబోయాయి. రూ.641.31 కోట్ల వ్యాపారం సాగింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 8,31,484 కేస్‌ల మద్యం, 2,31,910 కేస్‌ల బీర్లు గుటగుటా తాగేశారు. వీటి ద్వారా రూ.778.04 కోట్ల ఆదాయం సమకూరింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 9,99,771 కేస్‌ల మద్యం, 3,16,176 కేస్‌ల బీర్లు అమ్ముడుపోతే రూ.814.54 కోట్ల వ్యాపారం సాగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో గత డిసెంబరు నాటికి 7,70,975 కేస్‌ల మద్యం, 2,37,989 కేస్‌ల బీర్లు అమ్ముడుబోయాయి. రూ.646.07 కోట్ల వ్యాపారం జరిగింది.

కడప డిపో పరిధిలో..

కడప డిపో పరిధిలో.. 2020-21 ఆర్థిక సంవత్సరంలో 5,21,681 మద్యం కేస్‌లు, 1,46,208 కేస్‌ల బీర్లు అమ్ముడుబోయాయి. మొత్తం రూ.644.84 కోట్ల ఆదాయం వచ్చింది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 6,74,826 కేస్‌ల మద్యం, 2,08,007 కేస్‌ల బీర్ల అమ్మకాల ద్వారా రూ.766.61 కోట్ల ఆదాయం వచ్చింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో 8,35,694 కేస్‌ల మద్యం, 2,96,084 కేస్‌ల బీర్లు అమ్ముడయ్యాయి. వీటి విలువ రూ.830.30 కోట్లు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో గత ఏడాది డిసెంబరు నాటికి 5,72,780 మద్యం కేస్‌లు, 1,67,943 కేస్‌ల బీర్లు అమ్ముడుబోయాయి. వీటి ద్వారా రూ.595.93 కోట్ల వ్యాపారం సాగింది.

దశలవారీగా మద్య నిషేధం అని చెప్పిన జగన్ తాగుడు మాన్పించేందుకు మద్యం షాపులను తగ్గించామని, రేట్లు పెంచామంటూ ప్రకటించినా.. ఏటా అమ్మకాలు పెరుగుతుండడం గమనార్హం. దీంతో మద్య నిషేధంలో జగన్ మాట తప్పారంటూ మహిళలు వైసీపీపై ఆగ్రహంతో ఉన్నారు. మద్యం ధరలు పెంచడంతో పాటు ఎన్నడూ వినని బ్రాండ్ల మద్యంతో తమవారి ఆరోగ్యం దెబ్బతింటోందని ఆందోళన చెందుతున్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం

● నేడు, రేపు జిల్లాలో అంతర్జాతీయ బృందం పర్యటన

కడప(రూరల్), ఫిబ్రవరి 2: ప్రకృతి వ్యవసాయంపై అధ్యయనం చేసేందుకు అంతర్జాతీయ బృందం జిల్లాలో రెండురోజుల పాటు పర్యటించనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం (ఏపీసీఎన్ఎఫ్) పేరుతో రాష్ట్రంలో రైతు సాధికార సంస్థ ద్వారా అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించేందుకు ఈ బృందం 3, 4 తేదీలలో జిల్లాలో పర్యటించనుంది.

అంతర్జాతీయ స్థాయిలో అటవీ, వ్యవసాయ, పర్యావరణం, సుస్థిరాభివృద్ధి, జీవనోపాధుల పరిరక్షణ, పర్యావరణం, వాతావరణంలో మార్పు తదితర రంగాలలో పనిచేసే జర్మన్ ప్రభుత్వ ప్రతినిధులతో పాటు బీఎంజెడ్, కేఏకెఎఫ్‌డబ్ల్యు, జీఐజెడ్ సంస్థల ప్రతినిధులు ఈ పర్యటనలో పాల్గొననున్నారు. ఇండో జర్మన్ డెవలప్‌మెంట్ కో-ఆపరేషన్ ఫ్రేమ్ వర్క్‌లో భాగంగా అటవీ, వ్యవసాయ పర్యావరణం, సుస్థిరాభివృద్ధి, జీవనోపాధుల పరిరక్షణ, పర్యావరణం, వాతావరణంలో మార్పు తదితర రంగాలలో ఆంధ్రప్రదేశ్‌లో అమలులో ఉన్న ప్రాజెక్టులు, ప్రణాళిక దశలో ఉన్న కార్యక్రమాలను పరిశీలించి అర్థం చేసుకోవడానికి పర్యటించనుంది. 3వ తేదీ శనివారం సాయంత్రం పులివెందులలోని ఇండో జర్మన్ గ్లోబల్ అకాడమీ ఫర్ ఆగ్రోఎకాలజీ రిసెర్చ్ అండ్ లెర్నింగ్ సెంటర్‌ను సందర్శించనున్నారు. 4వ తేదీ ఆదివారం అకాడమీ(ఐజీజీఏఏఆర్ఎల్) కార్యాలయ సముదాయాన్ని పరిశీలించి ప్రాంగణంలో వివిధ మోడల్స్‌లో రూపొందించిన ప్రకృతి వ్యవసాయక్షేత్రాలను సందర్శించనున్నారు.

ఏఎస్పీగా లోసారి సుధాకర్ బాధ్యతలు



ఏఎస్పీగా బాధ్యతలు చేపట్టిన లోసారి సుధాకర్

కడప (క్రైం), ఫిబ్రవరి 2: జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్)గా లోసారి సుధాకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఆయన చాంబరులో ఏఎస్పీగా చార్జ్ తీసుకున్నారు. 1995 బ్యాచ్‌కు చెందిన సుధాకర్ ఎస్ఐగా బ్రహ్మంగారిమఠం, ముద్దనూరు, కమలాపురం, సీకేదిన్నె పోలీసుస్టేషన్లలో పనిచేశారు. సీఐగా లక్కిరెడ్డిపల్లె, మహిళా పోలీసుస్టేషన్లలో పనిచేశారు. డీఎస్పీగా ప్రొద్దుటూరు, ఎస్సీ ఎస్టీ సెల్, ఏసీబీ శాఖల్లో విధులు నిర్వర్తించారు. అడిషనల్ ఎస్పీగా పదోన్నతి లభించి చిత్తూరు జిల్లాలో పనిచేస్తూ కడప జిల్లా అదనపు ఎస్పీగా బదిలీపై వచ్చారు. జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణకు కృషిచేస్తానని లోసారి సుధాకర్ పేర్కొన్నారు.

అనుమతి లేకుంటే సీజ్

రాయచోటి(కలెక్టరేట్), ఫిబ్రవరి 2: అన్నమయ్య జిల్లాలో ఇప్పటి వరకు అనుమతి లేని ఆసుపత్రులు 30, స్కానింగ్ సెంటర్లు 115 ఉన్నాయని అధికారులు గుర్తించారు. వీరికి ఎన్నిసార్లు నోటీసులు ఇచ్చినా, ఫోన్లు చేసినా స్పందించకపోవడంతో వాటిని సీజ్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలిసింది. కోట్లు ఖర్చు పెట్టి ఆసుపత్రులు కడుతున్నా, అందులో అనుమతి తీసుకోవడానికి వెనుకాడుతున్న డాక్టర్ల లిస్టు మొత్తం డీఎంహెచ్‌వో కార్యాలయంలో ఉంది. జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న ప్రైవేటు ఆసుపత్రుల పనితీరు, అక్కడ పనిచేస్తున్న వైద్యులు నిజంగానే డాక్టర్ చదివారా లేక ఏదైనా నకిలీ సర్టిఫికెట్లతో హాస్పిటల్‌లు పెట్టారా అన్న విషయాలపై జిల్లా అధికారులు ఆరా తీసే పనిలో ఉన్నారు. పట్టణాల్లో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు ఆసుపత్రులకు కళ్లెం వేయాలంటే నిబంధనలు తప్పనిసరిగా ఉంటేనే వాటిని కొనసాగిస్తామని, లేనిపక్షంలో నిర్మోహమాటంగా కేసులు పెట్టి హాస్పిటల్ సీజ్ చేయడానికి ఉన్నతాధికారుల నుంచి తమకు ఆదేశాలున్నాయని డీఎంహెచ్‌వో కార్యాలయ అధికారులు వెల్లడించారు. ఈ విషయంపై డీయంహెచ్‌వో కొండయ్యను వివరణ కోరగా పై అధికారుల ఆదేశాల మేరకు అనుమతి లేని ఆసుపత్రులను సీజ్ చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నామని చెప్పారు.

రోడ్డెక్కిన పెన్షనర్లు

● కొన్ని సమస్యలైనా పరిష్కరించాలని డిమాండ్
● లేదంటే 5న విజయవాడలో మహాధర్నా



గత సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న పెన్షనర్లు

కడప(ఎడ్యుకేషన్), ఫిబ్రవరి2: వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ప్రభుత్వ పెన్షనర్ల సమస్యలు పట్టించుకోవడం మానేసింది. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లకు కల్పించాల్సిన సదుపాయాలను పక్కన బెట్టింది. నెలనెలా అందాల్సిన పెన్షన్ డబ్బులు కూడా సకాలంలో ఇవ్వడంలేదు. పెన్షనర్లకు పెరుగుతున్న వయసును బట్టి ఇవ్వాల్సిన ప్రయోజనాలను 11వ పీఆర్సీ నుంచి కుదించింది. ఇలా అనేక సమస్యలు పరిష్కరించకపోవడంతో వీరు వృద్ధాప్యంలో అవస్థలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాల్లో దాదాపు 30 సంవత్సరాల పాటు వివిధ హోదాల్లో ప్రజలకు సేవలందించారు. నేడు నడవలేని పరిస్థితుల్లో ఉన్న వీరిపై కనీసం కనికరం లేకుండా వైసీపీ ప్రభుత్వం వ్యవహరిస్తోంది. ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ కనీసం కొన్నింటినైనా తీర్చుకోవాలన్న ఆశతో పెన్షనర్లు దశలవారీ పోరాటానికి సన్నద్ధమయ్యారు. ఇందులో భాగంగా రాష్ట్ర సంఘం పిలుపు మేరకు గత నెల 25న తాలూకా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. 29న జిల్లా కేంద్రాలు, కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. వయోభారంతో గొంతు నుంచి మాట బయట పెట్టేందుకు ఇబ్బందులు పడుతున్నా.. శక్తినంతా కూడగట్టుకుని సమస్యలు పరిష్కరించాలని నినదించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అధికారులకు అందించారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నెల 5న విజయవాడ ధర్నా చౌక్‌లో మహాధర్నాకు పిలుపునిచ్చారు. పెండింగులో ఉన్న డీఆర్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 11వ పీఆర్సీ అరియర్స్ చెల్లించాలని, హెల్త్‌కార్డుల ద్వారా అన్ని వ్యాధులకు గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో వైద్యం అందించాలని, మెడికల్ రీయింబర్స్‌మెంటు పరిధి రూ.5లక్షలకు పెంచాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.

> వైసీపీ ప్రభుత్వంలో ఏ వర్గమూ సంతోషంగా లేదు.. ప్రశాంతంగానూ లేదు. నిన్న మొన్నటి వరకు రాష్ట్ర ప్రభుత్వం అన్యాయం చేసిందంటూ ఉద్యోగ ఉపాధ్యాయులతో పాటు అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, కేజీబీవీ సిబ్బంది, సమగ్ర శిక్ష, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ధర్నాలు నిరసనలు చేపట్టారు. ప్రస్తుతం పెన్షనర్లు కూడా రోడ్డెక్కారంటే ప్రభుత్వ పనితీరు ఏవిధంగా ఉందో ఇట్టే అర్థమవుతోంది.

తీవ్ర అన్యాయం చేసిన ప్రభుత్వం..



పెన్షనర్లకు ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసింది. ఒకవిధంగా చెప్పాలంటే ఉన్న వాటిని తగ్గించి పెన్షనర్లను దగా చేసింది. క్వాంటం ఆఫ్ పెన్షన్లను కుదించి పెన్షనర్లను కృంగదీసింది. బకాయిలు చెల్లించకుండా మానసికంగా హింసిస్తోంది. ప్రతి నెలా 1వతేదీన పెన్షన్ చెల్లించమని ప్రస్తుతం ఉన్న ఉద్యోగ సంఘాలు విన్నవించినా ప్రభుత్వం ఆ పని చేయడంలేదు. విధిలేని పరిస్థితుల్లో వృద్ధులైనప్పటికీ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు దశల వారీ పోరాటాలకు పూనుకున్నాం. ఇప్పటికే మండల జిల్లా స్థాయిలో ధర్నాలు చేశాం. ప్రభుత్వం స్పందించకుంటే ఈ నెల 5న విజయవాడలో మహాధర్నా చేస్తాం.

- నూనె నగేశ్, ప్రభుత్వ పెన్షనర్ల సంఘం జిల్లా కోశాధికారి

ప్రభుత్వం స్పందించే వరకు ఉద్యమిస్తాం..



70 సంవత్సరాల నుంచి ప్రతి పీఆర్సీలో కొంత శాతం పెంచేవారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం తన హయాంలో ప్రకటించిన 11వ పీఆర్సీలో తగ్గించింది. పెన్షనర్లు ఎందరో ఆరోగ్యం సహకరించక కుటుంబ సభ్యుల ఆదరణ అందక ఇబ్బందులు పడుతున్నారు. వచ్చే పెన్షన్ నుంచి నెలనెలా ఈహెచ్ఎస్, కంట్రిబ్యూషన్ చెల్లిస్తున్నా అన్ని హాస్పిటల్స్‌లో క్యాష్‌లెస్ ట్రీట్‌మెంటు అందడం లేదు. ఆరోగ్యశ్రీ కింద రూ.2 లక్షల పరిమితి విధించి మానసికంగా వేధిస్తున్నారు. న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు ఉద్యమం కొనసాగిస్తాం.

- నాగమునిరెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు, ప్రభుత్వ పెన్షనర్ల సంఘం

ఫ్యానుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కడప (క్రైం), ఫిబ్రవరి 2: కడప నగరం ముత్తరాసుపల్లెలో నివాసం ఉంటున్న పామిడి బాల సుబ్బరాయుడు (29) ఎన్జీఓ కాలనీలోని కెంట్ వాటర్ ప్యూరిఫైడ్ కార్యాలయంలో గురువారం ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చిన్నచౌకు పోలీసుల వివరాల మేరకు... దువ్వూరు మండలం మదిరేపల్లె గ్రామానికి చెందిన బాలసుబ్బరాయుడికి ఖాజీపేట మండలం కొత్తపేటకు చెందిన గాయత్రితో మూడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక సంవత్సరం వయస్సు గల కుమారుడు ఉన్నారు. సుబ్బరాయుడు ఫ్యామిలీతో కడప ముత్తరాసుపల్లెలో నివాసం ఉంటున్నాడు. కెంట్ వాటర్ ప్యూరిఫైడ్ కంపెనీలో డిస్ట్రిబ్యూటరుగా పనిచేస్తున్నాడు. బుధవారం ఆఫీసులోనే ఉన్నాడు. అర్ధరాత్రి ఎవరూ లేని సమయంలో ఆఫీసులోని ఫ్యానుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతదేహాన్ని రిమ్స్‌కు తరలించి పోస్టుమార్టం అనంతరం వారి బంధువులకు అప్పగించినట్లు తెలిపారు. భార్య గాయత్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

పోలేరమ్మ అమ్మవారి గుడిలో చోరీ


హుండీని పగలగొట్టిన దుండగులు

బ్రహ్మంగారిమఠం, ఫిబ్రవరి 2: ప్రముఖ పుణ్యక్షేత్రం బ్రహ్మంగారిమఠంలోని శ్రీకనుమ పోలేరమ్మ అమ్మవారి దేవస్థానంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడిలోకి ప్రవేశించి హుండీలోని డబ్బులను చోరీ చేశారు. ఈవిషయం దేవస్థాన సిబ్బంది స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బి.మఠం ఎస్‌ఐ విద్యాసాగర్ సంఘటనా స్థలానికి చేరుకుని జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి, డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ద్వారా ఆధారాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. దేవదాయ శాఖ అసిస్టెంటు కమిషనరు ఫిట్‌పర్సన్ శంకర బాలాజీ వివరణ కోరగా.. హుండీలో ఎంత డబ్బులు పోయిం అంచనా వేయలేమని ఫిట్‌పర్సన్ తెలిపారు.

కుక్కల దాడిలో 10 పొట్టేళ్లు మృతి


మృతి చెందిన పొట్టేళ్లతో రైతు

చిన్నమండెం, ఫిబ్రవరి 2: మండలంలోని చిన్నర్సుపల్లె గ్రామానికి చెందిన గరుడప్పగారి నరసింహులు అనే రైతుకు చెందిన 10 పొట్టేళ్లపై కుక్కలు దాడి చేయడంతో మృతి చెందా యి. గురువారం రాత్రి పొట్టేళ్ల దొడ్డిలోకి కుక్కలు ప్రవేశించి దాడి చేయడంతో 10 పొట్టేళ్లు మృతి చెందాయని, వీటి విలువ సుమారు లక్షా 20వేలు ఉంటుందని బాధితుడు నరసింహులు వాపోయారు. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని కోరారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని, వీటి నిర్మూలనకు పంచాయతీ అధికా రులు చొరవ చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు. దీనిపై పశువైద్యాధికారి గణేశ్‌ను వివరణ కోరగా.. పశువుల బీమా చేసుకున్న వారికి మాత్రమే నష్టపోయినప్పుడు పరిహారం అందుతుందని తెలిపారు.

చోరీ కేసులో దొంగకు జైలు శిక్ష, జరిమానా

కడప (క్రైం), ఫిబ్రవరి 2 : కడప నగరంలోని రిమ్స్ పోలీసుస్టేషన్ పరిధిలో 2021లో జరి గిన ఓ చోరీ కేసులో కడప నగరానికి చెందిన బుక్కే సతీష్‌నాయక్ అనే వ్యక్తి నిందితుడిగా ఉన్నాడు. ఆ మేరకు అతనికి శుక్రవారం జేఎఫ్‌సీ స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ హేమా స్రవంతి జానకిరామ్ రెండు సంవత్సరాలు జైలుశిక్షతో పాటు రూ.10వేలు జరిమానా విధించారు. అప్పటి ఎస్‌ఐ మోహన్ కేసు నమోదు చేసి చార్జిషీటు ఫైలు చేశారు. ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ పద్మావతి, కోర్టు హెడ్ కానిస్టేబుల్ గౌస్, కానిస్టేబుల్ రామయ్య కేసును పర్యవేక్షించారు.

బావిలో పడి యువకుడి మృతి

మైదుకూరు, ఫిబ్రవరి 2: బావిలో పడి యువకుడు మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలోని జీవీ సత్రం వద్ద జరిగింది. అటుగా వెళుతున్న కొందరు పొలంలోని బావిలో చూడగా శవం తేలియాడుతూ ఉండటంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. బావిలో దిగి శవాన్ని వెలికి తీయగా గ్రామానికి చెందిన కూరాకు పవన్‌కుమార్ (25) అని గుర్తించారు. యువకుడి మృతికి సంబంధించి పోలీసుల విచారణలో తెలియాల్సి వుంది.

వాహనాలు ఢీ- తప్పిన ప్రమాదం


దెబ్బతిన్న ట్రాక్టరు ముందుభాగం

వల్లూరు, ఫిబ్రవరి 2 : కడప-తాడిపత్రి జాతీయ రహదారిలో వల్లూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శుక్రవారం ఎదురెదురుగా వాహనాలు ఢీకొన్నాయి. అయితే అదృష్టవశాత్తు పెద్ద ప్రమాదం తప్పింది. ఈసంఘటనలో ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. స్థానికుల వివరాల మేరకు... కడప నుంచి ఎర్రగుంట్ల వైపు వెళుతున్న ట్రాక్టరు, తమిళనాడు వెళుతున్న సిమెంటు ట్యాంకరు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ట్రాక్టరు, లారీ ముందుభాగాలు దెబ్బతిన్నాయి. ట్రాక్టరు డ్రైవరు పరారీలో ఉన్నాడని సమాచారం.

24 మద్యం బాటళ్ల స్వాధీనం-ఒకరి అరెస్టు


పట్టుబడిన మద్యం బాటిళ్లను చూపుతున్న పోలీసులు

చెన్నూరు, ఫిబ్రవరి 2 : చెన్నూరు పార్కు వీధిలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న కె.ప్రసాద్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుంచి 25 మద్యం బాటళ్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ పార్థసారధి తెలిపారు. రోజువారీ తనిఖీల్లో భాగంగా పలు ప్రాంతాల్లో పోలీసు సిబ్బంది తనిఖీలు చేపట్టగా.. పార్కు వీధిలో అక్రమంగా మద్యం విక్రయించేందుకు సిద్ధంగా పెట్టిన మద్యం బాటళ్లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

వల్లూరు, ఫిబ్రవరి 2: మండల పరిధిలోని మిట్టపల్లెలో శుక్రవారం ఐదుగురు జూదరులను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ వెంకటరమణ తెలిపారు. తమకు రాబడిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేసి ఐదుగురు జూదమాడుతుండగా పట్టుకున్నట్లు తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.4200 నగదును స్వాధీనం చేసుకుని.. కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ములకలచెరువు, ఫిబ్రవరి 2: మండలంలోని సెంట్రల్ స్కూల్ పంచాయతీ తుమ్మణంగుట్ట రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం దాడులు నిర్వహించి కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు నిందితుడ్ని అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ తిప్పేస్వామి తెలిపారు. ఈ సందర్భంగా 18 కర్ణాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకుని బి.కొత్తకోట మండలం మల్లారివారిపల్లెకు చెందిన వెంకటరమణ(40)ను అరెస్టు చేసినట్లు ఎస్‌ఐ చెప్పారు.

ఇదేమి... సుందరీకరణ!

- పులివెందులలో రూ.600 కోట్లకు పైగా ఖర్చు
- అభివృద్ధి పనుల్లో పార్కింగ్‌కు చోటులేని వైనం
- వాహనదారులకు తప్పని పార్కింగ్ కష్టాలు
- చేతులెత్తేసిన అధికార యంత్రాంగం

పులివెందుల రూరల్, జనవరి 2: సుందరీకరణ పట్టణంగా రూపుదిద్దుకుంటున్న పులివెందులలో వాహనదారులకు పార్కింగ్ కష్టాలు తప్పడం లేదు. సుందరీకరణ పేరుతో దాదాపు రూ.600కోట్లకు పైగా ఖర్చు పెడుతున్నప్పటికీ పార్కింగ్‌కు మాత్రం చోటు దక్కడం లేదు. దీంతో పులివెందుల వాసులకు పార్కింగ్ కలగా మారింది. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 2004లో మేజర్ పంచాయతీగా ఉన్న పులివెందులను మున్సిపాలిటీగా మార్చారు. రోడ్ల విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టారు. అభివృద్ధి పనులు చకచకా సాగిం చారు. అప్పటికి పులివెందుల పట్టణంలో దాదాపు 80వేలకు పైగా జనాభా ఉండేది. పలు సంస్థలు, ఫ్యాక్టరీలో ఏర్పాటు కావడంతో జనాల రద్దీతో ట్రాఫిక్ కష్టాలు మొదలయ్యాయి. అప్పటి అధికారుల చొరవతో పలుచోట్ల పార్కింగ్ స్థలాలు చూపినప్పటికి అది అనుకున్నంత ఫలితం ఇవ్వలేదు. దీంతో పార్కింగ్ కష్టాలు రోజురోజుకు పెరుగుతూ వచ్చాయి.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టాక పులివెందులను మరింత సుందరీకరణ చేస్తామంటూ వందల కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇందులో పార్కింగ్‌కు చోటు కల్పించి తమ కష్టాలు తీరుస్తారని వాహనదారులు భావించారు. అభివృద్ధి పనులలో అధికారులు చూపిన అత్యుత్సాహం కారణంగా వాహనదారులకు తిప్పలు తప్పడంలేదు. పార్కింగ్ సమస్య మరింత జఠిలంగా మారిపోయింది. అభివృద్ధి పనులు రోడ్డు అంచుల వరకు చేయడంతో పార్కింగ్ సమస్య తీవ్రరూపం దాల్చింది. దుకాణాల ముందే వాహనాలు పార్కింగ్ చేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో వాహనాల రాకపోకలకు మరింత అంతరాయం ఏర్పడింది. దీనికితోడు రోజువారి వ్యాపారం చేసుకునే తోపుడుబండ్ల వ్యాపారులకు కష్టాలు తప్పడం లేదు. ఇష్టానుసారంగా వాహనాల నిలుపుదలతో పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. పెద్దపెద్ద భవన నిర్మాణాలు సాగిస్తున్నప్పటికీ పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో పట్టణ వాసులను ఆందోళన కు గురిచేస్తోంది.

పట్టణంలోని పాత బస్టాండ్, పార్నపల్లె బస్టాండ్, ముద్దనూరు రోడ్డు, బంగారుఅంగళ్ల వీధి, శ్రీరామ హాల్ రోడ్డు, బైపాస్‌రోడ్డు, పడగొట్టిన బస్టాండ్ సర్కిల్ తదితర రోడ్లలో పార్కింగ్ స్థలాలు ఎక్కడా కనిపించవు. మెయిన్ రోడ్లలో పరిస్థితి ఇలా ఉంటే బోలేవార్డులో మరింత ఎక్కువగా ఉండబోతుందని పలువురు వ్యాపారులు, వాహనదారులు అంటున్నారు. కనీసం రోడ్డుకు మధ్యలో నైనా పార్కింగ్ ఏర్పాటు చేసినా కూడా కష్టాలు తప్పుతాయని వాహనదారులు చెబుతున్నారు. ఎందుకు ఆ దిశగా అధికారులు ఆలోచించలేకపోతున్నారో తెలియడం లేదని అంటున్నారు. రూ.600కోట్లకు పైగా ఖర్చుచేస్తున్నా ఒక్క పార్కింగ్ స్థలం చూపకపోవడంతో అధికారుల ముందుచూపు ఎలా ఉందో ఇట్టే అర్థమవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు.

పట్టణంలో పార్కింగ్ లేని కారణంగా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడి వాహనదారులు నిత్యం ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసి సురక్షిత ప్రయాణానికి దారి చూపాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయలేకపోతున్నట్లు విశ్వసనీయ సమాచారం.


పులివెందుల బంగారు అంగళ్ల వీధిలో దుకాణాల ఎదుట పార్కింగ్ చేసిన వాహనాలు


ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయకపోవడంతో పట్టణంలో వాహనదారుల గందరగోళం

గెలుపోటములను సమానంగా తీసుకోవాలి : జేసీ


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జాయింట్ కలెక్టర్

రాయచోటిటౌన్, ఫిబ్రవరి 2: క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్ అన్నారు. జనవరి 31వ తేదీ నుంచి రాయచోటి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మూడు రోజుల పాటు జరిగిన జిల్లాస్థాయి ఆడుదాం-ఆంధ్ర క్రీడా పోటీలు శుక్రవారం ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడాకారులను వెలికి తీయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఆడుదాం-ఆంధ్ర కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ఈ కార్యక్రమాల ద్వారా ఎంతో మంది గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ బయటకు వచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం ఆయన వాలీబాల్ బాలుర విభాగంలో విన్నర్స్‌గా నిలిచిన రైల్వేకోడూరు జట్టు, రన్నర్స్‌గా నిలిచిన రాయచోటి జట్టు, బాలికల విభాగంలో విన్నర్స్‌గా నిలిచిన రాజంపేట జట్టు, రన్నర్స్‌గా నిలిచిన పీలేరు జట్లకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే బ్యాడ్మింటన్ బాలుర విభాగంలో విన్నర్స్‌గా కోడూరు జట్టు, రన్నర్స్‌గా రాయచోటి జట్టు, బాలికల విభాగంలో విన్నర్స్‌గా మదనపల్లి జట్టు, రన్నర్స్‌గా కోడూరు జట్టు, ఖోఖో బాలుర విభాగంలో విన్నర్స్‌గా రాజంపేట జట్టు, రన్నర్స్‌గా రాయచోటి జట్టు, బాలికల విభాగంలో విన్నర్స్‌గా కోడూరు జట్టు, రన్నర్స్‌గా పీలేరు జట్టు నిలిచాయి. అలాగే కబడ్డీ బాలుర విభాగంలో విన్నర్స్‌గా కోడూరు జట్టు, రన్నర్స్‌గా తంబళ్లపల్లె జట్టు, బాలికల విభాగంలో విన్నర్స్‌గా మదనపల్లె జట్టు, రన్నర్స్‌గా కోడూరు జట్టు, క్రికెట్ బాలుర విన్నర్స్‌గా నిలిచిన పీలేరు జట్టు, రన్నర్స్‌గా రాజంపేట జట్టు, బాలికల విభాగంగా విన్నర్స్‌గా మదనపల్లె జట్టు, రన్నర్స్‌గా కోడూరు జట్టులకు మెమెంటోలతో పాటు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి రంగస్వామి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ వండాడి వెంకటేశ్వర్లు, జిల్లా క్రీడల ఇన్‌చార్జి నరసరాజు, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ గౌస్‌బాషా, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఏపీకి ప్రత్యేక హోదా కోసం ఢిల్లీలో ధర్నా

కాంగ్రెస్ నేత బండి జకరయ్య

కడప (నాగరాజుపేట), ఫిబ్రవరి 2: ప్రత్యేక హోదా సాధన కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో ధర్నా చేపడుతున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి జకరయ్య తెలిపారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌ఏ సత్తార్‌తో కలిసి మాట్లాడారు. 13 జిల్లాలతో ఏర్పడిన ఏపీ అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ ఏపీ రాష్ట్రానికి ఐదు సంవత్సరాలు ప్రత్యేక హోదాతో పాటు కడప ఉక్కు ఫ్యాక్టరీ, విశాఖ రైల్వేజోన్, దుగ్గరాజపట్నం ఓడరేవు తదితరాలు మంజూరు చేయడమే కాకుండా.. విభజన హామీలన్నింటినీ ప్రకటిస్తూ అప్పటి కాంగ్రెస్ పార్టీ ప్రధాని రాజ్యసభలో చెప్పడమే కాకుండా కేంద్ర మంత్రివర్గ క్యాబినెట్‌లో కూడా తీర్మానం చేసిందన్నారు. అయితే ప్రధాని హామీని.. కేబినెట్ తీర్మాణాన్ని తరువాత కేంద్రంలో వచ్చిన బీజేపీ ప్రభుత్వం తుంగలో తొక్కిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక హోదాపైనే అని ప్రకటించారన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా సాధించడానికి ఈ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.

ప్రొద్దుటూరు డీఎస్పీగా మురళీధర్

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 2: ప్రొద్దుటూరు డీఎస్పీగా మురళీధర్ నియమించారు. ఆమేరకు శుక్రవారం ప్రొద్దుటూరు ఎస్‌డీపీవో కార్యాలయానికి చేరుకుని మురళీధర్ డీఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. ఈయన 1991 బ్యాచ్‌కు చెందిన ఎస్‌ఐగా ఉద్యోగ జీవితం ప్రారంభించారు. కర్నూలు, చిత్తూరు జిల్లాలో పనిచేశారు. ప్రస్తుతం తిరుపతి రెడ్‌శ్యాండిల్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ డీఎస్పీగా వుంటూ ప్రొద్దుటూరుకు బదిలీపై వచ్చారు. ఇక్కడ వున్న ఐపీఎస్ ఆఫీసర్ ప్రేర్ణకుమార్ బీహార్‌కు బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో మురళీధర్ బాధ్యతలు చేపట్టారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికలు ప్రొద్దుటూరులో ప్రశాంత వాతావరణంలో జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రొద్దుటూరు పట్టణంలో ముఖ్యంగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘీక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపుతామన్నారు.

జాతీయస్థాయి దివ్యాంగుల క్రికెట్ పోటీలకు కట్టా సుబ్బయ్య ఎంపిక


సుబ్బయ్య (ఫైల్‌ఫొటో)

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 2: రాజస్థాన్‌లో ఈనెల 10 నుంచి 11 వరకు జరగనున్న జాతీయస్థాయి వికలాంగ క్రికెట్ పోటీలకు లక్కిరెడ్డిపల్లెకు చెందిన దివ్యాంగుడు కట్టా సుబ్బయ్య ఎంపికయ్యాడు. ఈమేరకు ఇండియన్ కెప్టెన్ వసం తకుమార్ తెలిపినట్లు సుబ్బయ్య తెలిపారు. ఏడాది క్రితం కడపలో జిల్లా దివ్యాంగుల క్రికెట్ అసోషియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు ఈపోటీల్లో కట్టా సుబ్బయ్య బౌలర్, బ్యాట్‌మెన్‌గా రాణించారు. దీంతో ఆగస్టులో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి దివ్యాంగుల క్రికెట్ పోటీల్లో పాల్గొని తన సత్తా చాటి... రాజస్థాన్‌లో జరిగే జాతీయస్థాయి పోటీలకు సుబ్బయ్య ఎంపికయ్యారు.

ఆటో బోల్తా .. ఐదుగురికి గాయాలు

మదనపల్లె టౌన్, ఫిబ్రవరి 2: కర్ణాటక రాష్ట్రం రాయలపాడు నుంచి ప్రయాణికులతో మదనపల్లెకు వస్తున్న ఆటో బోల్తా పడటంతో ఐదుగురికి గాయాలయ్యాయి. మాలేపాడుకు చెం దిన మల్లికార్జున ఆటోలో ప్రయాణికులు చేరవేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం మల్లికార్జున తండ్రి జల్లా బాబు(62)కు అనారోగ్యంతో ఉండటంతో రాయలపాడులో నాటువైద్యం చేయించేందుకు వెళ్లాడు. తిరిగి వచ్చేటప్పుడు ఆటోలో ప్రయాణికులను ఎక్కించుకుని మదనపల్లె వస్తుండగా మార్గమధ్యంలోని బార్లపల్లె వద్ద ఆవులు అడ్డంగా రావడంతో స్పీడ్‌బ్రేకర్ వద్ద ఎగిరిన ఆటో బోల్తా పడింది.

ఈ ప్రమాదంలో రెడ్డెప్ప (70), సిద్దమ్మ (75), మల్లికార్జున (50), బాబు (62), శ్రీలక్ష్మి (65) గాయపడగా వారిని మదనపల్లె ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

భర్తపై అనుమానంతో...

కాచిన నూనె పోసిన భార్య.. ఆపై కుమార్తెకు నిద్రమాత్రలు మింగించి తాను మింగిన వైనం


గాయపడ్డ మహేష్, చికిత్స పొందుతున్న జ్యోతి, లక్ష్మిచందన

కడప (క్రైం), ఫిబ్రవరి 2 : కాపురంలో కలహాలు ఓ కుటుంబంలోని భార్య భర్తలతో పాటు కుమార్తె ప్రాణాల మీదకు తీసుకువచ్చాయి. ఈ సంఘటన కడప నగరం టూటౌన్ పోలీసుస్టేషన్ పరిధిలోని బెల్లం మండీవీధిలో చోటు చేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున 3గంటల ప్రాంతంలో ఓ గదిలో నిద్రిస్తున్న తన భర్త మహేష్‌పై అనుమానంతో భార్య జ్యోతి కాచిన నూనెను అమాంతంగా పోసేసింది. దీంతో అతను తీవ్ర గాయాలపాలయ్యాడు. తరువాత ఆ గది తలుపు మూసేసి.. తాను మానసిక ఆవేదనకు గురై తన కుమార్తె లక్ష్మి చందనకు నిద్రమాత్రలను ఇచ్చి బలవంతంగా మింగించేసింది. తాను కూడా మరికొన్ని నిద్రమాత్రలను మింగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. చుట్టుపక్కల వాళ్లు గమనించి తల్లి, కుమార్తెను కడప రిమ్స్‌కు తరలించారు. ఆ సమయంలో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయారు. శుక్రవారం ఉదయం 7గంటలకు అపస్మారక స్థితిలో నుంచి మెలకువ వచ్చిన తరువాత తన పెద్ద కుమారుడు భరత్, చిన్నకుమారుడు శ్రీనివాసులు తన దగ్గర ఉండడంతో వెంటనే తన భర్తపై కాచిన నూనె పోసినట్లుగా గుర్తుకు రావడం వెంటనే బంధువులకు, పెద్ద కుమారుడికి ఇంటి తాళం ఇచ్చి పంపించారు. వారు వెళ్లి చూసేసరికి మహేష్ శరీరమంతా కాలిపోయి ఉండడంతో వెంటనే 108 అంబులెన్స్‌లో రిమ్స్‌కు తీసుకువచ్చారు. ప్రస్తుతం ముగ్గురు రిమ్స్‌లో ఐపీ విభాగంలో వైద్య సేవలను పొందుతున్నారు. మహేష్‌కు, జ్యోతికి వివాహమై 15 ఏళ్లవుతుంది. వీరికి పై ముగ్గురు సంతానం. సెలూన్‌షాపును నిర్వహిస్తూ మహేష్ జీవనం సాగిస్తున్నాడు. మహేష్ మరో మహిళతో వివాహేతర సంబంధం కలిగి ఉన్నాడని అనుమానంతో భార్య జ్యోతి ఈ చర్యకు పాల్పడిందని ప్రాథమిక సమాచారం. మహేష్ తల్లి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కడప టూటౌన్ ఎస్‌ఐ సంజీవరాయుడు తెలిపారు.

ఎరువుల దుకాణాలను పరిశీలించిన అధికారులు

ఖాజీపేట, ఫిబ్రవరి 2: ఎరువుల దుకాణాదారులు అధిక ధరలకు విక్రయించినట్లు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని వ్యవసాయశాఖ సంచాలకులు ఎం.నాగరాజు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను, రైతు భరోసా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువుల దుకాణాల్లో లైసెన్సులు, స్టాక్ వివరాలను, ధరల బోర్డు, బిల్లులు , ఇన్‌వాయిస్ పే బిల్లులు, ఫారం-ఓ, తూకాల స్టాకు, రిజిష్టర్లను తనిఖీ చేశామని, ఎక్కడైనా గడువు ముగిసిన పురుగు మందులను అమ్మినా, స్టాకు నిలువ, అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవన్నారు. ప్రతిరైతు సరుకు తీసుకున్న వెంటనే రశీదు అడిగితీసుకోవాలని లేదా ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం రావణపల్లె, చెన్నముక్కపల్లె రైతు భరోసా కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి నాగ అర్చన, రైతు భరోసా కేంద్ర సహాయకులు ప్రశాంత్, మాధురి, రేష్మా, తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపులపై విజిలెన్స్ దాడులు

- విశ్వనాథరెడ్డికి మద్దతు తెలిపినందుకేనా?

బి.కోడూరు, ఫిబ్రవరి 2: మండలంలోని రేషన్ షాపులపై శుక్రవారం ప్రొద్దుటూరు ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు దాడులు నిర్వహించారు. అందులో బి.కోడూరు-1, బి.కోడూరు-2, శిరిగిరిపల్లె, ఐత్రంపేట షాపులను పరిశీలించి రికార్డులను తనిఖీలు చేశారు. ఈ రేషన్ డీలర్లు ఇటీవల ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డికి వ్యతిరేకంగా ఆయన బామ్మర్ది విశ్వనాధరెడ్డి ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరయ్యారు. కొంత కాలంగా ఈ డీలర్లు ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి వద్దకు వెళ్లడం లేదు. ఈ నేపథ్యంలో వీరిపై విజిలెన్స్ దాడులకు ఎమ్మెల్సీ ప్రోత్సహించారని మండలంలో పలువురు నాయకులు చర్చించుకుంటున్నారు. బి.కోడూరు-1 దుకాణం సీజ్ చేసి రికార్డులు సక్రమంగా లేవని తాళం వేసి స్థానిక వీఆర్వో చేతికి అందించారు. అయితే సంబంధిత డీలరు అన్నీ సక్రమంగా ఉన్నాయని ఏ విధంగా సీజ్ చేస్తారని వాదించారు. అంతలో అసమ్మతి వర్గంలో నెంబర్-2గా చెప్పుకుంటున్న నాయకుడు అక్కడికి చేరుకుని ఎంపీ అవినాశ్ రెడ్డితో ఫోనులో మాట్లాడించడంతో విజిలెన్స్ అధికారులు సీజ్ చేసిన రేషన్‌షాపును తెరిపించి వెళ్లిపోయారు. ఎమ్మెల్సీకి వ్యతిరేకంగా ఆయన బామ్మర్ది విశ్వనాథరెడ్డికి మద్దతు తెలిపినందుకే అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఇలా వేధింపులకు పాల్పడుతున్నారని ఆ పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

రైలు కింద పడి యువకుడు మృతి

వాల్మీకిపురం, ఫిబ్రవరి 2: రైలు కింద పడి ఆర్.విష్ణువర్ధన్(22) అనే యువకు డు మృతి చెందిన సంఘటన శుక్రవారం వాల్మీ కిపురం సమీపంలోని పునుగుపల్లె ప్రాంతంలో చోటుచేసుకుంది. వివరాలిలా...మదనపల్లె మండలం బసిని కొండ ప్రాంతం గంగన్నగారిపల్లెకు చెందిన కనమన్న కుమారుడు ఆర్.విష్ణువర్ధన్ వాల్మీకిపురం సమీపంలోని పునుగుపల్లెలోని తన బంధువుల ఇంటికి వచ్చాడు. అయితే వేకువజామున పల్లెకు సమీపంలో రైలు కింద పడి మృతి చెందాడు. స్థానిక పోలీసులు శుక్రవారం ఉదయం సంఘటనా స్థలానికి చేరుకుని కదిరి రైల్వే పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ ప్రమాదానికి కారణాలు పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

పేదలకు ప్రయోజనం లేని బడ్జెట్

● బడ్జెట్ ప్రతులను దహనం చేసిన సీపీఎం నేతలు

కడప (సెవెన్‌రోడ్స్), ఫిబ్రవరి 2 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేక బడ్జెట్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం కడప పాతబస్టాండు పూలే సర్కిల్‌లో బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ గురువారం ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో సామాన్య, పేద ప్రజలకు ఎటువంటి ఉపశమనం కలగలేదని, ఆయా వర్గాలు సంబంధించిన రంగాల కేటాయింపుల్లో కోత విధించారని తెలిపారు. ఆహారం, గ్యాస్, పెట్రోలు, యూరియా వంటి ఎరువులకు కేటాయింపులు తగ్గించడం చాలా దారుణమని తెలిపారు. అంగన్వాడీలు, పంటబీమాకు కోత, ఉపాధి హామీ, పీఎం కిసాన్‌కు పెంపు లేదని తెలిపారు. గతంలో కేటాయించిన వాటినే కాపీ, పేస్టు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు రామ్మోహన్, దస్తగిరిరెడ్డి, అన్వేష్, కడప నగర కమిటి సభ్యులు ఓబులేసు, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రామికవర్గానికి ఉపయోగం లేని బడ్జెట్

కడప (సెవెన్‌రోడ్స్), ఫిబ్రవరి 2 : కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ శ్రామికవర్గానికి ఉపయోగం లేని విధంగా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. కేవలం కార్పొరేట్ కంపెనీల ఆదాయం రెట్టింపు చేసేలా ఉందన్నారు. ప్రజలు, శ్రామికవర్గ ప్రయోజనాలు లేవని, విభజన



బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న సీపీఎం సభ్యులు

హామీలు, కడప ఉక్కు, కడప - బెంగుళూరు రైల్వేలకు బడ్జెట్ కేటాయింపుల్లో మరోమారు మొండిచేయి చూపారన్నారు. అలాగే రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను కాపాడడంలో జగన్‌రెడ్డి ఘోరంగా విఫలమయ్యారన్నారు. ఈ ఇన్‌ఫ్రాస్టక్చర్ పెట్టుబడి అంతా అంబానీ, ఆదానీల కోసమా అని ప్రశ్నించారు. ఇప్పటికే భారతదేశంలో ఉన్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతటిని మోదీ ప్రభుత్వం కార్పొరేట్ల పరం చేసిందన్నారు. ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టడమే ఈ బడ్జెట్ లక్ష్యంగా ఉందన్నారు.

చెన్నూరు తహసీల్దారుగా ప్రకాశ్‌బాబు

చెన్నూరు, ఫిబ్రవరి 2: ఎన్నికల విధుల్లో భాగంగా కర్నూలు జిల్లా నుంచి ప్రకాశ్‌బాబు చెన్నూరు తహసీల్దారుగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు రెవెన్యూ సిబ్బంది స్వాగతం పలికారు. ఈ సం దర్భంగా ప్రకాశ్‌బాబు మాట్లాడుతూ తాను నంద్యాల జిల్లా మిడుతూరు నుంచి ఇక్కడికి వచ్చానన్నారు. విధుల నిర్వహణలో నిజాయితీగా పని చేస్తూ ప్రజలకు మంచి సేవలందిస్తామని, అలాగే కార్యాలయ సిబ్బంది కూడా తనకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.


బాధ్యతలు చేపట్టిన ప్రకాశ్‌బాబు

బదిలీపై వెళుతున్న తహసీల్దారుకు సన్మానం


తహసీల్దారు ఆలీఖాన్‌ను సన్మానిస్తున్న సిబ్బంది

చెన్నూరు, ఫిబ్రవరి 2 : చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళుతున్న తహసీల్దారు అలీఖాన్‌ను శుక్రవారం కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అలీఖాన్ మాట్లాడుతూ తనకు సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని, వారి ద్వారా మండల ప్రజలకు మంచి సేవలందించానన్నారు. జిల్లాలోనే రీసర్వే విషయంలో నాలుగు గ్రామ పంచాయతీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే చేయించడంతో జేసీ సైతం కొనియాడారన్నారు. బదిలీపై వెళుతున్న తహసీల్దారుకు సర్వేయరు సోమశేఖర్, డీటీ వెంకటరమణ, ఆర్ఐలు సౌజన్య, సృజన, వీఆర్వోలు, వీఆర్ఏలు జ్ఞాపికలు అందించారు.

అంజద్‌బాషాకు ఓటమి భయం పట్టుకుంది

● స్థాయిని మరిచి వ్యాఖ్యలు ● కడప నియోజకవర్గం టీడీపీ కైవసం కాక తప్పదు ● టీడీపీ నేత గోవర్ధన్‌రెడ్డి

కడప (ఎడ్యుకేషన్), ఫిబ్రవరి 2: 'ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజ ద్‌బాషాకు ఓటమి భయం పట్టుకుంది. ఫ్రస్టేషన్‌లో స్థాయిని మరిచి వ్యాఖ్యలు చేస్తున్నారు' అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజకీయ, వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని సూచించారు. రాబోవు ఎన్నికల్లో కడప నియోజకవర్గ ం టీడీపీ కైవసం చేసుకోక తప్పదని స్పష్టం చేశారు. శుక్రవారం కడప నగరం బసవతారకం లా కళాశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ సమావేశ వేదికపై ఫ్రస్టేషన్‌లో ఉప ముఖ్యమంత్రి అంజద్ బాషా మహిళలపై మాట్లాడడం ఓటమిని అంగీకరించడమేనని చెప్పారు. ఫ్లెక్సీలు ఎవరైనా పెట్టుకోవచ్చని తెలిపారు. అయితే కడప కార్పొరేషన్ పరిధిలో వైసీపీ నాయకులు ఫ్లెక్సీలు పెట్టి ఎప్పుడైనా ఒక్క రూపాయి చెల్లించారా అని ప్రశ్నించారు. టీడీపీ నాయకులు ప్రతినిధులు ఫ్లెక్సీలు పెట్టి నూరు శాతం కార్పొరేషన్‌కు ఆదాయాన్ని సమకూరుస్తున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రిగా ఉన్న అంజద్‌బాషా దిగజారి మాట్లాడడం దుర్మార్గమన్నారు. ఇంటింటా టీడీపీ ప్రతినిధులు తిరుగుతున్నారని, మైనార్టీలతో కూడా మాట్లాడుతున్నార న్నారు. అయితే టీడీపీ పట్ల ఎవరికీ ఎటువంటి వ్యతిరేకత లేదన్నార. మంచి స్పందన కూడా వస్తుందన్నారు. అంజద్‌బాషాకు టికెట్ ప్రశ్నార్థకమేనన్నారు. కడపను అభివృద్ధి చేశామని వైసీపీ నాయకులు చెప్పడం దుర్మార్గమన్నారు. వైఎస్ హయాంలో చిన్న కూడళ్లను పెద్దగా చేశారని, అదే జగన్ హయాంలో పెద్దకూడళ్లను చిన్నగా చేసినట్లు తెలిపారు. ఇది కేవలం వైసీపీ నాయకులు, కార్యకర్తలు కాంట్రాక్టర్ల ఆర్థిక లాభం కోసమేనని స్పష్టం చేశారు. అభివృద్ధి అంటే రోడ్లు, డ్రైన్లు, తాగునీటి సరఫరా ప్రజలకు అనుకూలంగా చేయాలని సూచించారు. వైసీపీ నాయకులు కేవలం డబ్బు దోచుకునేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపించారు.

కడప నగరంలో భారీ వర్షం వచ్చిందంటే ఇళ్లలో నీరు నిలిచే పరిస్థితి ఉందన్నారు. త్వరలోనే వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. అంతేకాకుండా విద్యుత్, ఆర్టీసీ చార్జీలు, ఇంటి పన్ను, రిజిస్ట్రేషన్లు అన్నీ పెంచి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. అలాగే మద్యం ఏరులై పారుతోందన్నారు. సీఎం సొంత నియోజకవర్గంలో అక్రమాలు జరుగుతున్నాయన్నారు. రాబోవు ఎన్నికల్లో టీడీపీ ప్రతినిధి మాధవీరెడ్డి గెలుపు తథ్యమన్నారు. కడప నియోజకవర్గంలోటీడీపీ జెండా ఎగరడం ఖాయమన్నారు. దిగజారిన మాటలు మాట్లడడం సరికాదని, మహిళల పట్ల మాట్లాడేటప్పుడు ఆచీతూచి వ్యవహరించాలని సూచించారు. ఇప్పటికైనా మహిళలను కించపరిచే మాటలు మాట్లాడితే సహించేదిలేదని హెచ్చరించారు.


విలేకరులతో మాట్లాడుతున్న గోవర్ధనరెడ్డి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పులివెందుల రూరల్, జనవరి 2: పట్టణంలోని పలు ప్రాంతాలలో శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అర్బన్ ఏఈ జగదీశ్వర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11కెవి కోతి సమాధి సబ్‌స్టేషన్ మెయింటెనెన్స్ మరియు 11కెవి విద్యుత్ లైన్ మరమ్మత్తుల కారణంగా ఈ అంతరాయం ఉంటుందని, సబ్‌స్టేషన్ పరిధిలోని వినియోగదారులు సహకరించాలని కోరారు.

మహిళలు ఆర్థికంగా బలపడాలి

కడప (మారుతీనగర్), ఫిబ్రవరి 2: మహిళలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని మెప్మా పీడీ సురేష్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కడప నగరం 26వ వార్డు ఆకులవీధి, మాసాపేట, గాజులవీధి ప్రాంతాలలో ఒక్కో యూనిట్ రూ.2.60 లక్షలతో నూతనంగా ఏర్పాటుచేసిన పేపర్ ప్లేట్ల తయారీ కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హతగల స్వయం సహాయక సంఘాలకు రూ.20 లక్షల వరకు ప్రభుత్వం రుణం ఇస్తుందన్నారు. ఆర్థిక క్రమశిక్షణతో మహిళలు అభివృద్ధికి బాటలు వేసుకోవాలన్నారు. కాగా పేపర్ ప్లేట్ల తయారీ మిషనరీ కోసం ప్రభుత్వం రూ.2.60 లక్షలు మంజూరు చేసిందని, దానికి అదనంగా నెలకు రూ.5 వేల చొప్పున నాలుగు నెలల అద్దెకు గాను మరో రూ. 20 వేలు ప్రకటించిందన్నారు. ఆ డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు.

8న ఉర్దూ అధ్యాపక పోస్టుకు ఇంటర్వ్యూ

వేంపల్లె, ఫిబ్రవరి 2: వేంపల్లెలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉర్దూ అతిథి అధ్యాపక పోస్టుకు ఈనెల 8వ తేదీ గురువారం ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ యోగాంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పీజీలో 5శాతం అర్హతతో నెట్/స్లెట్ లేదా పీహెచ్‌డీ ఉన్నవారికి మొదటి ప్రాధాన్యత ఇస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

డీవీజీ టెక్నాలజీ సంస్థతో డీసీసీబీ ఒప్పందం

కడప(రూరల్) ఫిబ్రవరి 2 : డీవీజీ టెక్నాలజీ సంస్థతో డీసీసీ బ్యాంక్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు బ్యాంకు సీఈఓ రాజేంద్రకుమార్ తెలిపారు. జగనన్న పాలవెల్లువ స్కీం ద్వారా అమూల్ కంపెనీకి పాలు సప్లైయ్ చేస్తున్న పాడి రైతులకు డీసీసీ బ్యాంకు రుణాలను మంజూరు చేస్తోందన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు జిల్లాలోని 1082 మంది రైతులకు రూ. 11 కోట్లు ఇచ్చారన్నారు. డీవీజీ యాప్ ద్వారా రైతు దరఖాస్తు చేసుకుంటే బ్యాంక్ సిబ్బంది ఫిజికల్‌గా ఒకసారి చూసిన వెంటనే లోన్ మంజూరు చేస్తారన్నారు.

మార్చి 9న జాతీయ మెగా లోక్ అదాలత్

కడప(రూరల్) ఫిబ్రవరి 2 : జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు మార్చి 9న ఉమ్మడి వైఎస్ఆర్ కడప జిల్లాలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు డీఎల్ఎస్ఏ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి తెలిపారు. ఈ మేరకు లోక్ అదాలత్‌లో ఎలాంటి ఖర్చు లేకుండా రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోవాలన్నారు. లోక్ అదాలత్‌లో ఒక సారి కేసు పరిష్కారం అయితే సుప్రీం కోర్టు తీర్పుతో సమానమని, తిరిగి అపీల్‌కు వెళ్లడానికి వీలుపడదన్నారు.

'మాకు న్యాయం చేయండి'

● ఉక్కాయపల్లెవాసుల వినతి

కడప (మారుతీనగర్), ఫిబ్రవరి 2: మా పేరుతో ఉన్న మూడు సెంట్ల స్థలాన్ని గత 40 సంవత్సరాలుగా హస్తగతం చేసుకోవాలనే కుట్రతో నకిలీ పత్రాలను సృష్టించి రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉక్కాయపల్లెకు చెందిన రేపూరి సుబ్బరామయ్య, లక్ష్మమ్మ దంపతులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం కడపలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత 1976లో అప్పటి ప్రభుత్వం ఉక్కాయపల్లెలో సర్వేనెంబర్ 653లో 3 సెంట్ల స్థలం ఇచ్చిందన్నారు. నాడు ఇచ్చిన డి.ఫారం కూడా ఉందన్నారు. అందులో బోద కొట్టం వేసుకుని నివాసం ఉన్నామని, ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోవడంతో ఆ స్థలం ఖాళీగా ఉందన్నారు. దీంతో తమ మేనల్లుడు దొంగ పత్రాలు సృష్టించుకుని అతని పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపించారు. కావున తమకు న్యాయం చేసి ఆదుకోవాలని కోరారు.

సదస్సుల ద్వారా కొత్త విషయాలు తెలుసుకోవచ్చు

● పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 2: సదస్సుల ద్వారా కొత్త విషయాలు తెలుసుకునే అవకాశం విద్యార్థులకు లభిస్తుందని పులివెందుల ఆహార విజ్ఞాన శాస్త్ర, సాంకేతిక కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎస్.బేగ్ సూచించారు. శుక్రవారం స్థానిక కళాశాలలో మిల్లెట్స్ పర్యావరణ పునరుజ్జీవనం, ఆరోగ్యానికి వివిధ విధానాలు అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా చిరుధాన్యాల గురించి పరిశోధించిన అంశాలపై మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్, తెలంగాణ, వివిధ రాష్ట్రాలకు సంబంధించిన అధ్యాపకులు, పీజీ, పీహెచ్‌డీ రీసె ర్చ్ స్కాలర్స్ ఆన్‌లైన్‌లో కొందరు, కళాశాలలో మరి కొందరు వివరించారు. బెంగళూరుకు చెందిన జీకేవీకే వ్యవసాయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ వెంకటరెడ్డి చైర్‌పర్సన్‌గా వ్యవహరించారు. జాతీయ సదస్సుకు హాజరైన వారికి సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఐపీఎం డైరెక్టర్ ప్రతినిధి డాక్టర్ ఏఎన్ విజయకుమార్, ఎల్‌బీఐ ఇన్‌చార్జి నజ్మా, సెమినార్ కన్వీనర్ డాక్టర్ నబీరసూల్, అధ్యాపకులు డాక్టర్ కీర్తిరెడ్డి, డాక్టర్ రాజేష్, డాక్టర్ నివేదిత, డాక్టర్ సాయిశ్రీనివాస్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ ప్రవీణ్, కుమారి పావనదీప్తి, ఎన్.వి. సుబ్బారెడ్డి, కె. సుబ్బారెడ్డి, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.


సర్టిఫికెట్ అందిస్తున్న అసోసియేట్ డీన్ డాక్టర్ బేగ్

వచ్చే ఎన్నికల్లో టీడీపీకి పట్టం కట్టండి: పుత్తా

కమలాపురం (కడప ఎన్టీఆర్ సర్కిల్), ఫిబ్రవరి 2 : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి పట్టం కట్టాలని కమలాపురం ప్రజలకు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుత్తా నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. కమలాపురం నగర పంచాయతీలోని 2, 3, 4, 5 డివిజన్లలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు మేనిఫెస్టోతో పాటు జనసేన రూపొందించిన మేనిఫెస్టోను ఆయన ప్రజలకు వివరించారు. గత పది సంవత్సరాలుగా వైసీపీ అభ్యర్థికి ఓట్లు వేయడం వల్ల కమలాపురం ప్రజలు అన్ని విధాలా నష్టపోయారని, అలా కాకుండా వచ్చే ఎన్నికల్లో టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. చంద్రబాబు ప్రవేశ పెడుతున్న సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోవు రోజుల్లో ప్రజలందరూ టీడీపీని కోరుకుంటున్నారని, ఖచ్చితంగా కమలాపురం నియోజకవర్గంలో టీడీపీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. కమలాపురం గ్రామ పంచాయతీని నగర పంచాయతీగా చే యడం వల్ల పేద ప్రజలకు ఉపాధి పనులు దక్కడంలేదని, దీంతో తీవ్రంగా నష్టపోయారన్నారు. పేదలపై మరింత పన్నుల భారాన్ని మోప ఆర్థికంగా నష్టపోయే విధంగా వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతుందని ఆయన ఆగ్రహించారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని వచ్చే ఎన్నికల్లో విలువైన ఓట్లను టీడీపీకి వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులతో పాటు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న పుత్తా నరసింహారెడ్డి

సూచనలు పాటించండి

వీరపునాయునిపల్లె, ఫిబ్రవరి 2: సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉన్న వారు సూచనలు పాటించి మరింత యాక్టివ్‌గా మారాలని నరేన్, బిట్టి ఆదిలు తెలిపారు. టీడీపీ యువనాయకులు పుత్తా చైతన్యరెడ్డి ఆదేశాలతో వీరపునాయునిపల్లెలో శుక్రవారం సోషల్ మీడియా యాక్టివ్ పర్సన్‌లకు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీపీ చాంపియన్ సూర్యనారాయణరెడ్డి, తెలుగు యువత అధ్యక్షుడు చైతన్యకుమార్‌రెడ్డి, టీడీపీ రైతు సంఘం అధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


సూచనలిస్తున్న నరేన్

ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలి

చెన్నూరు, ఫిబ్రవరి 2 :రైతులు రబీలో సాగు చేసిన పంటలకు సంబంధించి ఈక్రాప్ నమోదుతో పాటు ఈకేవైసీ చేయించుకోవలని జిల్లా వ్యవసాయాధికారి నాగేశ్వర్‌రావు తెలిపారు. మండలంలోని కనుపర్తి, బయనపల్లె ప్రాంతాల్ల శుక్రవారం సాగులో ఉన్న వరి పంటను జిల్లా వ్యవసాయాధికారి పరిశీలించారు .ఈ సందర్భంగా రైతులకు వ్యవసాయ సాగులో పలు రకాల సూచనలు సలహాలు అందించారు.పంటలకు తెగుళ్ల ఆశించకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలై వివరించారు. అలాగేపంట నమోదు చేయించుకోవడం వల్ల ప్రకృతి వైపరీత్యంతో నష్టం కలిగితే పరిహారం పొందుతారన్నారు.

సోషల్ మీడియాలో అవాస్తవాలు పోస్ట్ చేస్తే చర్యలు

● కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ హెచ్చరిక

కడప (క్రైం), ఫిబ్రవరి 2 :సోషల్ మీడియాలో అవాస్తవాలు పోస్ట్ చేస్తే చర్యలు తప్పవని కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. దేశ రక్షణ శాఖకు సంబంధించిన సామగ్రిని చెన్నైకి తరలిస్తున్న నేపథ్యంలో పోలీసు, ఆర్మీకి చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది విధులు నిర్వహించారన్నారు.ఈ విషయాన్ని రూ.వేల కోట్ల నగదు తరలిస్తున్నారంటూ సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయడం తగదని డీఎస్పీ పేర్కొన్నారు. దేశ రక్షణకు సంబంధించి సామగ్రి తరలించే సమయంలో పక్కా ప్రణాళికతో భద్రతా ఏర్పాట్లు ఉంటాయన్నారు. సామగ్రి వెళుతున్న మార్గంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలన్న ఎస్పీ సిద్దార్థ కౌశల్ ఆదేశాలు, రక్షణ శాఖ విజ్ఞప్తి మేరకు ఆర్మీ అధికారుల ఎస్కార్టుతో పాటు పోలీసు ఎస్కార్ట్ కూడా ఇచ్చామన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే, సోషల్ మీడియా వేదికగా అసత్యాలు ప్రచారం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని, దుష్ప్రచారం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నిబంధనలు పాటించకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాలు

పులివెందుల టౌన్, ఫిబ్రవరి 2: నిబంధనలు పాటించకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, ఎంవీఐ ప్రసాద్, ఎస్ఐ హుస్సేన్ పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాలతో, డీఎస్పీ వినోద్‌కుమార్ ఉత్తర్వుల మేరకు బైకుర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బైక్ రైడర్లు హెల్మెట్ ధరించకపోవడం, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలలో ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి, పరిమితికి మించి వాహనాలు నడుపడం తదితర తప్పిదాలు చేయవద్దన్నారు.కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న చైర్మన్ వరప్రసాద్

ప్రజా సమస్యలు తెలుసుకోవడం కూడా సామాజిక బాధ్యతే

చెన్నూరు, ఫిబ్రవరి 2 : ప్రజా సమస్యలు తెలుసుకోవడం కూడా సామాజిక బాధ్యతేనని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు డాక్టర్ విజయలక్ష్మీదేవి అన్నారు. జాతీయ సేవా పథకం స్పెషల్ క్యాంపులో భాగంగా రెండోరోజైన శుక్రవారం రామనపల్లెలో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు దాదాపు 32 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రాం ఆఫీసరు మాట్లాడుతూ గ్రామస్థులకు ప్రధానంగా విద్య ప్రాముఖ్యత గురించి వివరించామన్నారు. ప్రతి కుటుంబంలో మంచి విద్యావంతులు ఉండాలని చెప్పామన్నారు. ఏ కుటుంబమైనా అభివృద్ధి చెందాలంటే ఆ ఇంటిలో మొత్తం విద్యావంతులు ఉండాలన్నారు. యోగివేమన యూనివర్సిటీ జాతీయ సేవా సమితి సమన్వయకర్త వెంకట్రామిరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.



రామనపల్లెలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ కార్యక్రమంలో పాల్గొన్న వలంటీర్లు

ఉద్యమాన్ని విజయవంతం చేయండి

కడప (నాగరాజుపేట), ఫిబ్రవరి 2: స్ట్రగుల్ కమిటీ ఉద్యమాలను విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని సీఐటీయూ నాయకుడు కె.శ్రీనివాసులరెడ్డి, స్ట్రగుల్ కమిటీ నాయకుడు శ్రీనివాసులు, ఎస్.శివశంకర్, నాగసుబ్బయ్య, నాయబ్ రసూల్, సురేంద్రబాబు పిలుపునిచ్చారు. కాంట్రాక్టు కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్లు జేఎల్ఎం గ్రేడ్-2లు, విద్యుత్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం డిప్యూటీ కమిషన్ ఆఫ్ లేబర్‌కు, విద్యుత్ సూపరింటెండెంట్ ఇంజనీరుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ రంగంలో జరుగుతున్న పరిణామాలు ఉద్యోగుల్లో ఆందోళనను, అభద్రతాభావాన్ని కలిగిస్తున్నాయన్నారు. విద్యుత్ పంపిణీ కంపెనీల్లో కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు తగ్గించారని, ట్రాన్స్‌కో, జెన్‌కోలతో సమానంగా చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ నెల 5వ తేదీన అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతిపత్రం అందిస్తామని, 8న జిల్లా కేంద్రాల్లో సర్కిల్ ఆఫీసుల వద్ద ధర్నా నిర్వహిస్తామని వారు తెలిపారు. 12 నుంచి విజయవాడలో నిరాహారదీక్షలు చేపడతామని తెలిపారు. కా వున దీక్షలకు కాంట్రాక్టుకార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

వాయిదా పడ్డ తలనీలాల వేలంపాట

చక్రాయపేట, ఫిబ్రవరి 2: గండి వీరాంజనేయ స్వామి దేవస్థానంలో భక్తాదులు సమర్పించుకునే తలనీలాల వేలంపాట శుక్రవారం సహాయ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డి ఆధ్వర్యంలో చైర్మన్ కావలి కృష్ణతేజ అధ్యక్షతన వేలంపాట నిర్వహించారు. అలాగే ఏడాది పాటు భక్తులు సమర్పించే కొబ్బరి చిప్పల వేలంపాట కూడా నిర్వహించారు. కాగా తలనీలాలకు ఒకే టెండర్ రావడంతో నిలుపుదల చేశారు. అలాగే కొబ్బరిచిప్పల వేలం పాటకు ఐదు టెండర్లు వచ్చాయి. కానీ వేలంలో పాల్గొన్న ఐదుగురు గత ఏడాది ఎక్కువ డబ్బు పెట్టారని, అంతపాడలేమని విరమించుకున్నారు. దీంతో ఆలయ సహాయ కమిషనర్ వేలం పాటను వారం పాటు వాయిదా వేస్తుననట్లు తెలిపారు. ప్రధాన అర్చకుడు కేసరి, ఉప ప్రధాన అర్చకుడు రాజారమేష్, దేవదాయ, ధర్మాదాయ జిల్లా ఇన్‌స్పెక్టర్ జనార్దన్, బ్యాంకు అధికారులు, పోలీసులు, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


వేలంపాటలో పాల్గొన్న అధికారులు

భక్తితో సేవించి మరియతల్లి దీవెనలు పొందండి

● లూర్దుమాత తిరునాల పతాకావిష్కరణలో ఫాదర్ స్వర్ణ బెర్నార్డ్

కడప (కల్చరల్), ఫిబ్రవరి 2: ప్రతి ఒక్కరూ భక్తితో సేవించి మరియతల్లి దీవెనలు పొందాలని ఫాదర్ స్వర్ణ బెర్నార్డ్ సూచించారు. మరియాపురం లూర్దు మాత తిరునాల ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం స్థానిక లూర్దుమాత చర్చి ఆవరణలంలో పతాకావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఆయన హాజరై పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం దివ్య బలిపూజలో ఫాదర్ గాలి బోస్కో దైవ సందేశం ఇచ్చారు. మరియాపురంలో వెలసిన మరియమాతను లూర్దుమాతగా కొలుస్తున్నారన్నారు. విశ్వాసులు, ప్రజలు భక్తిశ్రద్ధలతో పాల్గొని ఆ తల్లి ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సెయింట్ మేరీస్ కెథడ్రల్ చర్చి ఫాదర్ బిరుసు రాజా, సహాయ గురువు అరుణ్‌కుమార్, ఎంపీఎస్ఎస్ఎస్ డైరెక్టర్ ఫాదర్ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


తిరునాల పతాకావిష్కరణ చేస్తున్న ఫాదర్ స్వర్ణ బెర్నార్డ్

ఆలయ నిర్మాణానికి విరాళం

సీకేదిన్నె, ఫిబ్రవరి 2: చింతకొమ్మదిన్నె మండలం బయనపల్లె అభయ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి గ్రామానికి చెందిన నాగలక్కగారి చంద్రశేఖర్‌రెడ్డి (మెకానిక్ శేఖర్) రూ.51,129 చందా అందించారు. ఆలయం పునర్నిర్మాణానికి గాను ఆలయ కమిటీ సభ్యులు వారిని సంప్రదించగా వెంటనే సానుకూలంగా స్పందించి విరాళాన్ని కమిటీ సభ్యులకు అందించారు. అవసరమైతే మరింత సహాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు.


విరాళం అందిస్తున్న మెకానిక్ శేఖర్, కుటుంబ సభ్యులు

బైరెడ్డి రెడ్డినారాయణ రెడ్డికి ఘన నివాళి

కడప (ఎడ్యుకేషన్), ఫిబ్రవరి 2 : 1952లో వచ్చిన కరువు కన్నీటి గాథను రాయలసీమ రైతు కావ్యంగా చిత్రించిన రైతు కవి బైరెడ్డి రెడ్డినారాయణరెడ్డి 102వ జయంతిని కడప నగరం సీపీ బ్రౌన్ భాషా పరిశోధన కేంద్రంలో శుక్రవారం నిర్వహించారు. ముందుగా నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. అనంతరం సంచాలకులు ప్రొఫెసరు రాంప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ రెడ్డి నారాయణరెడ్డి రాయచోటికి సమీపంలోని రెడ్డివారిపల్లెకు చెందిన వారని, వ్యవసాయ కుటుంబంలో జన్మించారన్నారు. ఆయన సంగమేశ్వర శతకం, స్థలపోతుల రాయసలీమ రైతు అనే మూడు పద్యకావ్యాలు రచించినప్పటికీ 1952లో రాయలసీమలో వచ్చిన కరువు విషాద అనుభవాలతో రచించిన రాయలసీమ రైతు ఆయన రచనల్లో మణిపూసలాంటిదన్నారు.

రేపు ఉచిత వైద్యశిబిరం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 2: జమ్మలమడుగులో ఈనెల 4వ తేదీ మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ జమ్మలమడుగు వారి ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జమ్మలమడుగులోని ఎస్వీ డిగ్రీ కళాశాల ఆవరణంలో నిర్వహిస్తామన్నారు. గుండెకు సంబంధించిన రోగులు ఆయాసం, కళ్లు తిరగడం, చెమటలు పెట్టడం, కాళ్ల వాపులు, నిద్రలో ఆయాసం వచ్చి ఇబ్బంది పడుతున్న తదితరులందరూ వినియోగించుకోవాలని కోరారు.

డీఎస్సీ పేరుతో దగా

జమ్మలమడుగు, ఫిబ్రవరి 2: మెగా డీఎస్సీ విడుదల చేస్తానని తక్కువ పోస్టులలో మినీ డీఎస్సీతో యువతను ముఖ్యమంత్రి దగా చేశారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, పట్టణ కార్యదర్శి తులసీశ్వర్‌యాదవ్ విమర్శించారు. జగన్ అధికారంలోకి వస్తే మెగా డీఎస్సీ ఇస్తానని హామీ ఇచ్చి ఎన్నికలు దగ్గర పడుతున్నా ఇవ్వకపోవడం మోసం చేయడమేనన్నారు. 6,100 పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చి నిరుద్యోగులను నట్టేట ముంచారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి, సూరి పాల్గొన్నారు.

బద్వేలు రూరల్..: రాష్ట ప్రభుత్వం మెగా డీఎస్సీ పేరుతో నిరుద్యోగుల చెవిలో పువ్వులు పెట్టేందుకు ప్రయత్నిస్తోందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముడియం చిన్ని అన్నారు. శుక్రవారం సుందరయ్య భవన్‌లో నిర్వహించిన డీవైఎఫ్ఐ నాయకుల సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్కే మస్తాన్, షరీఫ్, ఆంజనేయులు, ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభం

ఖాజీపేట, ఫిబ్రవరి 2: మైదుకూరు ఎమ్మెల్యే ఎస్.రఘురామిరెడ్డి కూనవారిపల్లె సచివాలయం, ఆయుష్మాన్ హెల్త్‌సెంటర్‌ను ప్రారంభించారు. అలాగే త్రిపురవరంలో ఆయుష్మాన్ హెల్త్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుగ్గిరెడ్డి గంగాధర్‌రెడ్డి, సిద్దిక్, మురళీమోహన్‌రెడ్డి, రాఘవరెడ్డి, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బి.మఠం ఎంపీడీఓగా శివమల్లేశ్వరప్ప

బ్రహ్మంగారిమఠం, ఫిబ్రవరి 2 : బ్రహ్మంగారిమఠం మండల ఎంపీడీవోగా శుక్రవారం శివమల్లేశ్వరప్ప బాధ్యతలు చేపట్టారు. ఈయన నంద్యాల జిల్లా గడివేముల మండలం నుంచి బ్రహ్మంగారిమఠానికి బదిలీపై వచ్చారు. బి.మఠంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న టి.వెంగమునిరెడ్డి చిత్తూరు జిల్లాకు బదిలీ అయ్యారు.

చాపాడు...మహబూబ్‌బీ

చాపాడు..: చాపాడు మండల ఎంపీడీవోగా మహబూబ్‌బీ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కలసపాడు మండలంలో ఎంపీడీవోగా పనిచేస్తున్న ఆమెను జిల్లా అధికారులు చాపాడుకు బదిలీ చేశారు. ఇక్కడ పనిచేస్తున్న ఎంపీడీవో శ్రీధర్ నాయుడును చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు.

కాశినాయన...మధుసూదన్‌రెడ్డి

కాశినాయన ఫిబ్రవరి2: కాశినాయన మండల ఎంపీడీవోగా పి.మధుసూదన్‌రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న మైథిలీరెడ్డి చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలో పనిచేస్తున్న మధుసూధన్‌రెడ్డి బదిలీపై వచ్చారు. శుక్రవారం ఆయన విధుల్లో చేరారు.

రాహుల్‌పై దాడి అమానుషం

పోరుమామిళ్ల, ఫిబ్రవరి 2 : రాహుల్‌గాంధీపై బీజేపీ దాని అనుబంధ పార్టీలు దాడి చేయడం అమానుషమని బద్వేలు మాజీ ఎమ్మెల్యే కమలమ్మ అన్నారు. శుక్రవారం పోరుమామిళ్లలోని ఆమె స్వగృహంలో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారత న్యాయ జోడో యాత్ర రాహుల్‌గాంధీ చేస్తుండగా బీజేపీ వారు దాడి చేయడం సమంజసం కాదన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ కమల్ ప్రభాస్, సుధీర్ పాల్గొన్నారు.

తహసీల్దారుకు సన్మానం

కాశినాయన జనవరి 2: ఎన్నికల నిబంధనల్లో భాగంగా నంద్యాల జిల్లాకు బదిలీ అయిన తహసీల్దారు రామచంద్రుడును శుక్రవారం రెవెన్యూ ఉద్యోగులు,సిబ్బంది ఘనంగా సన్మానించారు. డిప్యూటీ తహసీల్దారు ప్రసన్నలక్ష్మీ, రీసర్వే డీటీ సత్య ఆధ్వర్యంలో సత్కరించారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ దక్షిణామూర్తి, వీఆర్వోలు చంద్రఓబుల్ రెడ్డి, మహబూబ్‌బాష,సుబ్బరాయుడు, చంటయ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు

జమ్మలమడుగు, ఫిబ్రవరి 2: ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అని జమ్మలమడుగు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, నియోజకవర్గ కోఆర్డినేటర్ మంచాల పుష్పరాజు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కుపేరుతో వైఎస్ షర్మిళ జంతర్ మంతర్ వద్ద చేస్తున్న దీక్షకు సంఘీభావం ఆయన తెలిపారు. నాయకులు రాజేష్, సంజయ్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి





ప్రొద్దుటూరు...బాకరాపేట ప్రచారంలో పాల్గొన్న ప్రవీణ్‌రెడ్డి, పోరుమామిళ్లలో కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఇన్‌చార్జ్ బొజ్జ రోశన్న, ఎర్రగుంట్ల...చిర్రాజుపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న సి.భూపేశ్‌రెడ్డి, టీడీపీ నాయకులు

ప్రొద్దుటూరు , ఫిబ్రవరి 2 : ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి దొరసానిపల్లెలో నివాసమున్నా ఆగ్రామాన్ని వైసీపీ ప్రభుత్వం వచ్చి దత్తకు తీసుకున్నా ఏమీ అభివృద్ధి చేయలేదని రాచమల్లు ఓటమికి రోజులు దగ్గర పడ్డాయని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల పరిధిలోని దొరసానిపల్లెలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో నంద్యాల కొండారెడ్డి మాజీ ఎమ్మెల్సీ బచ్చలపుల్లయ్య , ఆసం రఘురామిరెడ్డి ఘంటశాల వెంకటేశ్వర్లు. దొరసానిపల్లె మాజీసర్పంచ్ పాతకోట భాస్కర్‌రెడ్డి, నాయకులు మాడెం సుధాకర్‌రెడ్డి, ఎంకాల సుధాకర్‌రెడ్డి, రమణారెడ్డి, మధుసూధన్‌రెడ్డి,రజక సంఘం నాయకుడు చంద్రాయుడు,లిఖిత్‌కుమార్‌రెడ్డి,వెంకటసుబ్బారెడ్డి,చెన్నకేశవ, అరవ రాజా సింగరయ్యతదితరులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు..: టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం 2 వవార్డులోని బాకరా పేటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం చేపట్టారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు జబీవుల్లా, కోగటం గండ్లూరి శేఖర్‌రెడ్డి, వినోద్‌కుమార్ ,బండి భాస్కర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి సురేంద్ర మహిళా అధ్యక్షురాలు బోగాల లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

పోరుమామిళ్ల..: చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బద్వేలు టీడీపీ ఇన్‌ఛార్జ్ బొజ్జ రోశన్న అన్నారు. పోరుమామిళ్లలోని 51, 52, 53 పోలింగ్ బూత్ పరిధిలోని ప్రాంతాల్లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ యనమల సుధాకర్, టీడీపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కె.రామసుబ్బారావు, టీడీపీ నాయకులు సీతా వెంకటసుబ్బయ్య, ఇమాంహుసేన్, సీతాబాలాజీ, వెంకటేశ్వర్లు, మస్తాన్, అతికారి రాజా, ఎస్ఎం బాషా, సత్యం, పఠాన్, పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

బద్వేలు టౌన్..: టీడీపీతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికారి ప్రతినిధి కొలవలి వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 18వ వార్డు మంగళకాలనీ, పూసలవాడ, శివానగర్‌లో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వెంకటసుబ్బయ్య, మహేష్ శివ, సంటెయ్య, కిట్టు, గురు బ్రహ్మం, నారాయణ పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల..: నారాచంద్రబాబు ముఖ్యమంత్రి అయితే మహిళా సంక్షేమానికి పెద్దపీట వేస్తారని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జి సి.భూపేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం ఎర్ర గుంట్ల మండలంలోని చిర్రాజుపల్లె, దండుపల్లె గ్రామాల్లో ఆయన బాబుష్యూరిటీ భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్ర మంలో మండల ఇన్‌చార్జి సి.జయరామిరెడ్డి, టీడీపీ నాయకులు మహేష్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, చిద్విలాస్ రెడ్డి, వరపుత్రుడు, రమేష్, హరికుమార్, అనిల్‌కు మార్‌రెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

మైలవరం..: రానున్న ఎన్నికల్లో వైసీపీను గద్దె దింపాలని జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డి తల్లి దేవగుడి సరస్వతమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని టి.కమ్మవారిపల్లి, ఎ.కంబాలదిన్నె గ్రామాల్లో బాబు ష్యూరిటీ భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను పంపిణీ చేశారు.నాయకులు కొండయ్య, పాపిరెడ్డి, సూర్యపెద్దిరాజు, రాజ్యలక్ష్మీ, రాణి, సరస్వతి, రజిత, గోపాల్ నాయుడు, రమేష్‌నాయుడు, జగదీష్ నాయుడు, శ్రీనివాసనాయుడు, రవీంద్ర, వెంకటేష్‌నాయుడు, కిట్టు, అశోక్, రాఘవ, కృష్ణ, రంగస్వామిరెడ్డి, గురివిరెడ్డి, నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, శేఖర్‌నాయుడు,ఆచారి,నరసింహ, జగన్‌మోహన్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, రామస్వామిరెడ్డి, బాలరాజు, చంద్రమోహన్, హరీష్ పాల్గొన్నారు.

బద్వేలు రూరల్..: రాష్ట్రంలో చంద్రబాబు మళ్లీ సీఎంగా అధికారం చేపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందని బొజ్జ అరుణమ్మ, తెలుగు మహిళా నియోజకవర్గ అధ్యక్షురాలు మాచుపల్లె లక్ష్మీదేవి, పోరుమామిళ్ల మాజీ సర్పంచ్ హబీబున్నీసా పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని వనంపుల గ్రామ పంచాయతీ బాలయపల్లె గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. మాజీ ఎంపీటీసీ మణ్యం రామిరెడ్డి, రఘురామిరెడ్డి, బీరం సాంబశివారెడ్డి, సుబ్బ య్య, శ్రీనివాసులు, పోకల సుబ్బారెడ్డి, గోపయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.



ప్రొద్దుటూరు... దొరసానిపల్లె ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి



మైలవరం...కమ్మవారిపల్లిలో కరపత్రాలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకురాలు దేవగుడి సరస్వతమ్మ

'కేంద్ర పథకాలను ప్రజలకు వివరిస్తాం'



మాట్లాడుతున్న సుబ్బరాయుడు

చాపాడు, ఫిబ్రవరి 2: ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలకృష్ణ అన్నారు. అల్లాడుపల్లె వీరభద్రస్వామి దేవాలయం వద్ద ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శుక్రవారం పల్లెకు పోదాం కార్యక్రమంపై బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీ నుంచి 11వ తేదీ వరకు అన్ని గ్రామాల్లో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.సమావేశంలో మైదుకూరు నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ సుబ్బరాయుడు, మండల బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, బీజేపీ నాయకులు గోపాల్‌రెడ్డి, సుబ్బరామిరెడ్డి, లక్షుమయ్య పాల్గొన్నారు.

బీసీ భవనానికి ప్రభుత్వ స్థలం కేటాయించాలి

బద్వేలు, ఫిబ్రవరి 2: బద్వేలు పట్టణంలోని బీసీ భవనానికి స్థలం కేటాయించాలని కోరుతూ శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి శుక్రవారం బి.గురుమూర్తి, రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి బాబు, తదితరులు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో వాల్మీకి బోయ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బేరీల శ్రీనివసులు, బీసీ సంక్షేమ సంఘం కడప నగర అధ్యక్షుడు యూసఫ్ బాష తదితరులు ఉన్నారు.

ఆడుదాం ఆంధ్రలో గోల్‌మాల్‌పై ఫిర్యాదు

బద్వేలు టౌన్, ఫిబ్రవరి 2 :క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్రలో గోల్‌మాల్ జరిగిందని మునిసిపల్ ఛైర్మన్ రాజగోపాల్‌రెడ్డికి క్రీడాకారులు వినతిపత్రం అందించారు. నియోజకవర్గస్థాయిలో జరిగిన ఆడుదాం ఆంధ్ర క్రికెట్ పోటీల్లో 35వ వార్డు కోటవీధి సచివాలయం టీం ఫైనల్‌కు చేరింది. కానీ ఈ టీంను ఫైనల్‌కు తీసుకెళ్లకుండా మున్సిపల్ సిబ్బంది ఎస్‌కేడీనగర్ పేరుతో 35వ వార్డు టీంలోని ఇద్దరిని కలుపుకుని మిగిలిన సభ్యులను బయటి వారితో కడపకు వెళ్లి జిల్లా స్థాయిలో ఆట ఆడారన్నారు. విచారణ జరిపించాలని ఛైర్మన్‌కు వినతిపత్రం అందించారు.

రికార్డులను సక్రమంగా నిర్వహించాలి

ఖాజీపేట, ఫిబ్రవరి 2: ప్రతి ఒక్కరూ రికార్డులను సరిగా మెయింటినెన్స్ చేయాలని తహసీల్దారు ఉదయభారతి అన్నారు. ఎన్నికల దృష్ట్యా తిరుపతికి బదిలీ కావడంతో సిబ్బంది ఆమెను శుక్రవారం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీటీ, ఆర్ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

బద్వేలు టౌన్, ఫిబ్రవరి 2 : మున్సిపాలిటీ పరిధిలోని చిన్న కేశంపల్లెలో ఎస్‌బీవీఆర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సమన్వయకర్త దొరస్వామి నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెషల్ క్యాంపు శుక్రవారం నాటికి రెండో రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా కళాశాల విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉమాకాంత్, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బారెడ్డి, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాజీ సైనికుల సంక్షేమానికి కృషి చేయాలి

ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 2 : మాజీ సైనికుల సంక్షేమానికిప్రభుత్వం కృషి చేయాలని మాజీ సైనికుల సంక్షేమ సంఘం ప్రొద్దుటూరు డివిజన్ అధ్యక్షుడు నేట్ల బాలవీరారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మాజీ సైనికుల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం టీవీఆర్ కల్యాణ మండపంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అమర వీరులను స్మరించుకోవడానికి అమరజవాన్ సర్కిల్ ఏర్పాటు చేయాలని, మాజీ సైనికుల సంక్షేమ సంఘం కార్యాలయ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి మాట్లాడుతూ టీవీఆర్ పెట్రోలు బంకు సమీపంలో నాలుగు రోడ్ల సెంటర్‌లో అమర జవాన్ సర్కిల్‌ను త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. సంఘం కార్యాలయ నిర్మాణానికి 10 సెంట్ల స్థలం కేటాయిస్తామన్నారు. అనంతరం సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు పీరయ్య, కార్యదర్శి శంకర్‌రెడ్డి, కోశాధికారి సాంబశివారెడ్డి, జాయింట్‌సెక్రటరీ రమేష్ బాబు, యల్లయ్య, నెల్సన్, సుబ్బారెడ్డి, దస్తగిరి, హుస్సేన్, దస్తగిరి పాల్గొన్నారు.

'మైదుకూరు అభివృద్ధికి నోచుకోలేదు'

మైదుకూరు, ఫిబ్రవరి 2 : పాలకుల నిర్లక్ష్యంతో 50 ఏళ్ళుగా మైదుకూరు ఎలాంటి అభివృద్ధి చెందలేదని వక్తలు పేర్కొన్నారు. రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవీ రమణ ఆధ్వర్యంలో మైదుకూరు అభివృద్ధిపై శుక్రవారం మైదుకూరులో చర్చా వేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ నియోజకవర్గం ఎక్కువ శాతం రైతులున్నారని, అయితే రైతులకు సంబంధించిన కర్మాగారాలు గాని నీటి ప్రాజక్టులు, గిడ్డంగులు గాని లేవన్నారు. ఉన్న దాణా పరిశ్రమతో పాటు పాల పరిశ్రమను కూడా పాలకుల నిర్లక్ష్యంతో మూతపడ్డాయన్నారు. కేపీ ఉల్లి, ధాన్యం, పసుపు తదితర పంటలు ఎక్కువగా పండిస్తారని, వాటి నిల్వలకు తగిన గిడ్డంగులు లేవన్నారు. కేసీ కాలువ కూడా వర్షాలు అధికంగా పడితేనే నీళ్ళు పారుతాయని, తెలుగు గంగ ప్రాజక్టు ఉన్నా ఇంత వరకు పంటకాలువల్లో నీరు పారలేదన్నారు. మైదుకూరు పట్టణం మున్సిపాలిటీగా ఉన్న కేవలం రోడ్డు ఊడ్చేందుకే ఉందన్నారు. ఆసుపత్రి కూడా కేవలం సూది మందుల ఇచ్చేందుకే పరిమితమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వక్తలు అజయ్ బాబు, షామీర్, నాగరాజు, రామసుబ్బారెడ్డి, పుష్పరాజ్, సహదేవుడు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఓట్ల కోసం దిగజారుడు రాజకీయాలు వద్దు

ప్రవీణ్‌రెడ్డి హితవు

ప్రొద్దుటూరు ,ఫిబ్రవరి 2 : ఓట్లకోసం రాచమల్లు ప్రసాద్‌రెడ్డి ఎంతటికైనా దిగజారి మాట్లాడుతున్నారని టీడీపీ ఇన్‌చార్జ్ ప్రవీణ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మానవ సమాజంలో తల్లి,తండ్రి, గురువు దైవ సమానమన్నారు. మొదటి ప్రాధాన్యత తల్లి అన్నారు. అలాంటిది రాచమల్లు ప్రతి సారీ తన తల్లిని అవమానించే రీతితో మాట్లాడటం సిగ్గుచేటన్నారు. ప్రొద్దుటూరు మహిళల తరుపున ఎమ్మెల్యే తల్లికి క్షమాపణలు కోరుతున్నామన్నారు. రాజకీయాల్లో ప్రతిపక్షాల విమర్శలు ఎదుర్కోలేక తాను చేసే అవినీతి అక్రమాలను కప్పిపుచ్చేందుకు ఆఖరికి కుటుంబసభ్యులమీద ఆన చేయడం దారుణమన్నారు. అవినీతి చేయనప్పుడు ఎన్నికలముందు అప్పుల్లో వున్న రాచమల్లు 150 కోట్లు ఎలా సంపాదించారన్నారు. సమావేశంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు జబీవుల్లా, ఈవీ సుధాకర్‌రెడ్డి,బండిభాస్కర్‌రెడ్డి,విశ్వనాధరెడ్డి, పాణ్యం సుబ్బరాయుడు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ఐ పోటీలకు నితీషారెడ్డి ఎంపిక

ప్రొద్దుటూరు టౌన్, ఫిబ్రవరి 2 : అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ మైదానంలోని యూత్ క్రికెట్ క్లబ్ క్రికెట్‌లో శిక్షణ పొందుతున్న గురజాల నితీషారెడ్డి జాతీయ స్థాయి ఎస్‌జీఎఫ్ఐ క్రికెట్ పోటీలకు ఎంపికైంది. అండర్ -17 బాలికల క్రికెట్ పోటీలు జనవరి 29, 30వ తేదీలలో నరసరావుపేటలో రాష్ట్ర స్థాయి అండర్-17 ఎస్‌జీఎఫ్ఐ బాలికల క్రికెట్ పోటీలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభకనబరిచి త్వరలో జరగనున్న జాతీయస్థాయి ఎస్‌జీఎఫ్ఐ పోటీలకు ఎంపికైంది. ఈ విద్యార్థిని ప్రస్తుతం 9వ తరగతి చదువుతోంది. జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన నితీషారెడ్డిని యూత్ క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు మార్తల సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, ట్రెజరర్ లక్ష్మీరెడ్డి, నారాయణ, రామకృష్ణారెడ్డి, జగదీశ్వరరెడ్డి తదితరులు అభినందించారు.

పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

బ్రహ్మంగారిమఠం, ఫిబ్రవరి 2 : పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టరు సరస్వతి అన్నారు. శుక్రవారం మైదుకూరు డివిజన్ పరిధిలోని సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్‌లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు స్థానిక ఇంటిగ్రేడెడ్ హాస్టలులో ప్రేరణ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రానున్న పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు కనబరచాలన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ వీరనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ రామయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్ ఎవరికీ ఉపయోగం లేదు

- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఎంవీ సుబ్బారెడ్డి

జమ్మలమడుగు, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఏ ఒక్కరికీ ఉపయోగం లేని బడ్జెట్ అని సీపీఐ జమ్మలమడుగు నియోజకవర్గ కార్యదర్శి ఎంవీ సుబ్బారెడ్డి విమర్శించారు. శుక్రవారం జమ్మలమడుగుల సీపీఐ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. రైతాంగానికి గతంలో ఉన్న రసాయనిక ఎరువులపై సబ్సిడీని అమాంతంగా తగ్గించి వేశారన్నారు. రైతాంగానికి ఇచ్చే వ్యవసాయం, పనిముట్లు సబ్సిడీకి ఇచ్చే విధానానికి స్వస్తి చెప్పడం సాగు, సేద్యపు ఖర్చులు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగుదేశం పార్టీలోకి పలువురి చేరిక

దువ్వూరు (మైదుకూరు), ఫిబ్రవరి 2 : వైసీపీ నాయకులకు చెందిన దాదాపు 120 కుటుంబాల వారు శుక్రవారం సాయంత్రం టీడీపీలోకి చేరారు. దువ్వూరులోని ఎస్సీ కాలనీలోని వైసీపీకి చెందిన మాజీ ఎంపీటీసి జ్యేష్టాది దానం, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జ్యేష్టాది ఆశీర్వాదం, విజయ్‌కుమార్,పందిటి సుబ్బరాయుడు, దానం, సిరివెళ్ల ప్రతాప్ తదితరుల ఆధ్వర్యంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్‌కు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు ఏర్పాటు చేసిన సమావేశంలో దాదాపు 120 కుటుంబాల వారిని పుట్టా సుధాకర్ యాదవ్ శాలువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీ మండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకట రమణారెడ్డి, నాయకులు నరసింహా రాయల్, సంజీవరెడ్డి, శ్రీను, పొలిమేర రవి, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ మల్లోత్రపాల్గొన్నారు.

కొండాపురం..: మండలంలోని ఏనమలచింతల గ్రామంలో గ్రామానికి చెందిన నాయకుడు రమేష్‌రెడ్డితో పాటు సుమారు 100 కుటుంబాలు శుక్రవారం జమ్మలమడుగు టీడీపీ ఇన్‌చార్జ్ భూపేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు.ఈ సందర్భంగా వారు భూపేశ్‌కు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.పార్టీ కండువా కప్పి వారిని భూపేశ్ టీడీపీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీలు దేవగుడి నారాయణరెడ్డి,శివనాథరెడ్డి, టీడీపీనాయకులు సీఎం సురేశ్‌నాయుడు, జంబాపురం రమణారెడ్డి, గండ్లూరు నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




దువ్వూరు... టీడీపీలో చేర్చుకుంటున్న పుట్టా సుధాకర్‌యాదవ్, కొండాపురం మండలం ఏనమలచింతల గ్రామంలో టీడీపీ లో చేరిన వారితో భూపేశ్‌రెడ్డి, సీఎం సురేష్‌నాయుడు